# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | గురువారం | 12-12-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 306 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## ఈ నెల13, 14 తేదీల్లో విజయపాల్ కు పోలీసు కస్టడీ

ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజును గత ప్రభుత్వ హయాంలో కస్టడీలో చిత్రహింసలు పెట్టారన్న కేసులో సీఐడీ మాజీ అదనపు ఎస్పీ విజయపాల్ ఆరోపణలు ఎదుర్కొంటుండడం తెలిసిందే. ఆయనను పోలీసులు ఇప్పటికే అరెస్ట్ చేశారు. ప్రస్తుతం ఆయన గుంటూరు జిల్లా జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు.

## అందరూ వాళ్ల మనుషులే... జగన్

కాకినాడ పోర్ట్ నుంచి రేషన్ బియ్యం స్మగ్లింగ్ జరుగుతోందని, దీనికి మూలాలు వైసీపీ ప్రభుత్వ హయాంలోనే మొదలయ్యాయని కూటమి నేతలు ఆరోపిస్తుండడం తెలిసిందే. దీనిపై మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ స్పందించారు. పోర్టులో కస్టమ్స్ సిబ్బంది వాళ్ల మనుషులే, భద్రతా సిబ్బంది కూడా వాళ్ల మనుషులే...

### శీతాకాల విడిది కోసం ఈ నెల 17న

# హైదరాబాద్‌కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

- డిసెంబరు 17న ఏపీలో కాన్వొకేషన్‌లో పాల్గొని... సాయంత్రం హైదరాబాద్‌కు రానున్న ముర్ము
- 21న వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం సందర్శన
- మహిళా కాలేజీ శతాబ్ది వేడుకలను ప్రారంభించనున్న ద్రౌపది ముర్ము



హైదరాబాద్,డిసెంబర్11.(నిజం చెపుతాం) రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ నెల 17న తెలంగాణకు రానున్నారు. శీతాకాల విడిది కోసం ఆమె హైదరాబాద్‌కు వస్తున్నారు. ఈ క్రమంలో 21న కోఠిలోని వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయాన్ని ఆమె సందర్శించనున్నారు. ఆమె ఈ మహిళా కాలేజీ శతాబ్ధి వేడుకలను ప్రారంభిస్తారు. శీతాకాల విడిది కోసం హైదరాబాద్ రానున్న రాష్ట్రపతి ఐదు రోజుల పాటు ఉండనున్నారు. రాష్ట్రపతి పర్యటనకు సంబంధించిన పర్యటన షెడ్యూల్‌ను ప్రభుత్వం విడుదల చేసింది. రాష్ట్రపతి ముర్ము 17వ తేదీ ఉదయం ఆంధ్రప్రదేశ్‌కు చేరుకుంటారు. మంగళగిరిలోని ఎయిమ్స్‌లో జరిగే మొదటి కాన్వొకేషన్‌లో ముఖ్య అతిథిగా పాల్గొంటారు. సాయంత్రం 5 గంటలకు హైదరాబాద్‌కు వస్తారు. ఈ నెల 20న సికింద్రాబాద్‌లోని కాలేజ్ ఆఫ్ డిఫెన్స్ మేనేజ్‌మెంట్‌ను సందర్శిస్తారు. అదే రోజు సాయంత్రం 4 గంటల నుంచి బొల్లారంలోని రాష్ట్రపతి భవన్‌లో 'ఎట్ హోం' కార్యక్రమం నిర్వహిస్తారు. గవర్నర్, ముఖ్యమంత్రి, మంత్రులు, ప్రజాప్రతినిధులు, ముఖ్య నేతలు, ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. 21వ తేదీన ఉదయం 11 గంటలకు వీరనారి చాకలి ఐలమ్మ తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయానికి చేరుకుని శతాబ్ది వేడుకల్లో పాల్గొంటారు. ఈ కార్యక్రమం అనంతరం బేగంపేట విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో ఢిల్లీకి బయలుదేరి వెళతారు.

### యూపీఎస్సీ మెయిన్స్లో సత్తా చాటిన

# తెలంగాణ అభ్యర్థులు..

## అభినందించిన సీఎం



హైదరాబాద్,డిసెంబర్11.(నిజం చెపుతాం) యూపీఎస్సీ మెయిన్స్ 2024 ఫలితాల్లో తెలంగాణ అభ్యర్థులు సత్తా చాటారు. ఈ ఏడాది తొలి సారిగా రాష్ట్రం నుంచి సివిల్స్ మెయిన్స్ పరీక్షలకు హాజరైన అభ్యర్థులకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందించింది. సివిల్స్ సాధించే లక్ష్యంతో ప్రిపేరయ్యే పేద కుటుంబీకులకు అండగా నిలిచేందుకు రాజీవ్ సివిల్స్ అభయ హస్తం పథకాన్ని ఈ ఏడాది తొలిసారిగా అమలు చేసింది. సింగరేణి సంస్థ అధ్వర్యంలో 135 మందికి రూ. లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించింది. ఈ ఏడాది ఆగస్ట్ 26న ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి వీరికి చెక్కులు పంపిణీ చేశారు. రాజీవ్ సివిల్స్ అభయ హస్తం సాయం అందుకున్న అభ్యర్థుల్లో 20 మంది తాజాగా యూపీఎస్సీ మెయిన్స్ ఫలితాల్లోనూ విజేతలుగా నిలిచారు. వరంగల్ అర్బన్ జిల్లాకు చెందిన ఈ సాయి శివాని, రాహుల్ శంకేషి, పోతరాజు హరి ప్రసాద్, విక్రమ్ బేతి, ఖమ్మం జిల్లాకు చెందిన నల్లమల సాయికుమార్ బానోతు నాగ రాజా నాయక్. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాకు చెందిన కడారి శ్రీవాణి, గాదె శ్వేత, రాపర్తి ప్రీతి, మెదక్ జిల్లాకు చెందిన కుమ్మరి శ్రవణ్ కుమార్, రంగారెడ్డి జిల్లాకు చెందిన మొహమ్మద్ అశ్ఫాక్, తొగరు సూర్యతేజ, మహబూబాబాద్ జిల్లాకు చెందిన బెస్త ప్రియాంజలి, సిద్ధిపేటకు చెందిన నరిగె స్వామి, నాగర్కర్నూలుకు చెందిన గోకమల్ల అంజనేయులు, ఆదిలాబాద్కు చెందిన ఆర్. ప్రమోద్ కుమార్, వికారాబాద్కు చెందిన బి. ప్రహ్లాద్, జగిత్యాలకు చెందిన బురుగుపెల్లి నీరజ్ కుమార్, భద్రాద్రి కొత్తగూడెంకు చెందిన జస్వంత్ కుమార్, అసిఫాబాద్-కుమ్రంభీం జిల్లాకు చెందిన రాష్ట్రాంకి సుధాకర్ మెయిన్స్ క్వాలిఫై అయిన జాబితాలో ఉన్నారు. రాష్ట్రం నుంచి మెయిన్స్ ఫలితాల్లో విజయం సాధించిన అభ్యర్థులందరికీ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు.

### తెలంగాణ సచివాలయంలో ఫేషియల్

# రికగ్నిషన్ అటెండెన్స్ విధానం



వేతనాలు పొందే ప్రతి ఉద్యోగికీ వర్తిస్తుందన్న సీఎస్

- ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసిన సీఎస్ శాంతికుమారి
- అన్ని శాఖల అధికారులు, సిబ్బందికి వర్తిస్తుందని వెల్లడి


హైదరాబాద్,డిసెంబర్11.(నిజం చెపుతాం)తెలంగాణ సచివాలయంలో రేపటి నుంచి ఫేషియల్ రికగ్నిషన్ అటెండెన్స్ విధానాన్ని అమలు చేయనున్నారు. డిసెంబరు 12వ తేదీ నుంచి రాష్ట్ర సచివాలయంలో ఈ నిబంధన అమలు చేయనున్నట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. సచివాలయంలో పని చేసే అన్ని శాఖల అధికారులు, సిబ్బందికి ఈ ఫేషియల్ రికగ్నిషన్ అటెండెన్స్ విధానం వర్తిస్తుందని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఔట్ సోర్సింగ్, సచివాలయం హెడ్ నుంచి వేతనాలు పొందే ప్రతి ఉద్యోగికి వర్తిస్తుందని స్పష్టం చేశారు.

## ఈ నెల 16న సీఎం చంద్రబాబు పోలవరం పర్యటన



డిసెంబర్11.(నిజం చెపుతాం ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు మరోమారు పోలవరం పర్యటనకు వెళుతున్నారు. డిసెంబరు 16న ఆయన పోలవరం ప్రాజెక్టును సందర్శించనున్నారు. గతంలో తాము 2014-19 మధ్య ప్రభుత్వంలో ఉన్నప్పుడు చంద్రబాబు ప్రతి సోమవారం పోలవరం ప్రాజెక్టును సందర్శించి, పనులను సమీక్షించేవారు. తాను ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా జూన్ 17న పోలవరం వెళ్లారు.

## ఏపీలో టెన్త్, ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదల...




- మార్చి 1 నుంచి ఇంటర్ పరీక్షలు- మార్చి 17 నుంచి టెన్త్ పరీక్షలు
- ప్రకటన చేసిన విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్

అమరావతి,డిసెంబర్11,(నిజం చెపుతాం) ఏపీలో పదో తరగతి, ఇంటర్ పరీక్షల షెడ్యూల్ ను రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ విడుదల చేశారు. ఏపీలో 10వ తరగతి పరీక్షలు మార్చి 17 నుంచి జరగనున్నాయి. ఇంటర్ పరీక్షలు మార్చి 1న ప్రారంభం కానున్నాయి. టెన్త్ పరీక్షలు మార్చి 17 నుంచి మార్చి 31వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు మార్చి 1 నుంచి 19 వరకు, ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు మార్చి 3 నుంచి 20 వరకు జరగనున్నాయి. ఇంటర్ లో ఎథిక్స్ అండ్ హ్యూమన్ వాల్యూస్ పరీక్ష ఫిబ్రవరి 1వ తేదీన ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహిస్తారు. ఎన్విరాన్ మెంటల్ ఎడ్యుకేషన్ పరీక్షను ఫిబ్రవరి 3న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహిస్తారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ, బైపీసీ విద్యార్థులకు ప్రాక్టికల్ ఎగ్జామ్స్ ఫిబ్రవరి 10 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ఇంటర్ ఒకేషనల్ కోర్సుల విద్యార్థులకు ప్రాక్టికల్స్ ఫిబ్రవరి 5 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించనున్నారు.

### అధికారమిస్తే....

# అస్థిత్వాన్ని దెబ్బతీస్తారా?

- తెలంగాణ బతుకు ఛిద్రమవుతుంటే ప్రేక్షక పాత్ర వహిస్తారా: కేటీఆర్
- కాంగ్రెస్ పాలనలో అందరూ బాధితులే అయ్యారని విమర్శ
- బీఆర్ఎస్ తలుచుకుంటే రాజీవ్, ఇందిరా గాంధీ విగ్రహాలు ఉండేవా? అని ఆగ్రహం



హైదరాబాద్,డిసెంబర్11.(నిజం చెపుతాం) తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఫిర్యాదు చేస్తూ లోక్ సభ ప్రతిపక్ష నేత, ఏఐసీసీ అగ్రనాయకుడు రాహుల్ గాంధీకి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేఖ రాశారు. నమ్మి అధికారమిస్తే తెలంగాణ అస్థిత్వాన్ని దెబ్బతీస్తున్నారని ఆ లేఖలో మండిపడ్డారు. తెలంగాణ బతుకు ఛిద్రమవుతుంటే ప్రేక్షక పాత్ర వహిస్తారా? అని రాహుల్ గాంధీని నిలదీశారు. ఆరు గ్యారెంటీలు సహా ఇచ్చిన హామీలు పత్తా లేకుండా పోయాయన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతుల నుంచి ఆడబిడ్డల వరకు... వ్యవసాయ రంగం నుంచి పారిశ్రామిక వర్గం వరకు అందరూ బాధితులే అన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఇంటింటా నిర్బంధమేనని... అన్ని రంగాల్లో సంక్షోభం నెలకొందన్నారు. బీఆర్ఎస్ పదేళ్లలో పేదల బతుకులు మార్చడమే కానీ పేర్లు మార్చలేదన్నారు. కానీ కాంగ్రెస్ అన్నింటినీ మారుస్తోందని విమర్శించారు. బీఆర్ఎస్ తలుచుకుంటే రాజీవ్, ఇందిరా గాంధీ విగ్రహాలు ఉండేవా? అని ప్రశ్నించారు. ఇలాంటి సంస్కృతికి సీఎం ఫుల్ స్టాప్ పెట్టకుంటే జరగబోయేది అదేనని హెచ్చరించారు.

## కేటీఆర్ ఆశల పల్లకిలో ఉన్నారు...

- కేటీఆర్ వ్యాఖ్యలతోనే బీఆర్ఎస్ మానసికస్థితి ఏమిటో తెలుస్తోంది: మంత్రి శ్రీధర్ బాబు



హైదరాబాద్,డిసెంబర్11.(నిజం చెపుతాం) ఎమ్మెల్యేలు, ఎమ్మెల్యేల శిక్షణా తరగతులకు వెళ్లవద్దని కేటీఆర్ తన పార్టీ ఎమ్మెల్యేలకు పిలుపునిచ్చారని, దీంతో బీఆర్ఎస్ మానసిక స్థితి ఏమిటో తెలుస్తోందని మంత్రి శ్రీధర్ బాబు విమర్శించారు. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలకు ఈరోజు నుంచి ప్రభుత్వం శిక్షణా తరగతులను నిర్వహిస్తోంది. శ్రీధర్ బాబు ఓ టీవీ ఛానల్‌తో మాట్లాడుతూ... ప్రతిపక్షం ప్రతి దానిని రాజకీయం చేయాలని చూస్తోందన్నారు. కేటీఆర్ ఆశల పల్లకిలో ఉన్నారని, అందుకే నాలుగేళ్లలో అధికారం వస్తుందని పగటి కలలు కంటున్నారని విమర్శించారు.

### అమ్మ దీవిస్తున్నట్లుగా

# చేతిని తీర్చిదిద్దారు..

తెలంగాణ తల్లి తలపై కిరీటం ఎందుకు పెట్టలేదో చెప్పిన అందెశ్రీ






- మానవ రూపానికి... అమ్మ రూపానికి కిరీటం ఉంటుందా? అని ప్రశ్న
- బతుకమ్మ తానే అయినప్పుడు ఆమె బతుకమ్మను ఎత్తుకుంటుందా?ల అన్న అందెశ్రీ

హైదరాబాద్,డిసెంబర్11.(నిజం చెపుతాం) దేవత రూపానికైతే కిరీటం ఉంటుందని, కానీ అమ్మరూపానికి ఉంటుందా? అని ప్రజావాగ్గేయకారుడు అందెశ్రీ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహం నమూనాలో బతుకమ్మతో పాటు కిరీటం లేకపోవడంపై పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు. కిరీటం లేకపోవడంపై ఎన్టీవీ ఛానల్ ఇంటర్వ్యూలో అందెశ్రీ స్పందించారు. బాసర సరస్వతీమాతను దర్శించుకున్న అనంతరం ఆయన మాట్లాడారు. తెలంగాణ తల్లికి కిరీటం ఉండాలంటే... భూమి మీద పురుడు పోసుకున్న ఏ తల్లికి కిరీటం ఉంటుందో చెప్పాలన్నారు. కిరీటాలు పెట్టుకుంటే అలాంటి అమ్మవారిని గుళ్లలో పెట్టుకొని పూజిస్తామని, కానీ మానవదేహం కలిగిన తల్లికి కిరీటం ఎందుకన్నారు. బతుకమ్మ అంటేనే తెలంగాణ తల్లి అని... కాబట్టి ఈ అమ్మ తన బతుకమ్మను తానే మోసుకుంటుందా? అని ప్రశ్నించారు. బతుకమ్మను మోసేది మనుషులు అని గుర్తించాలన్నారు.



## సంధ్య థియేటర్ ఘటనపై హైకోర్టులో అల్లు అర్జున్ పిటిషన్

హైదరాబాద్,డిసెంబర్11.(నిజం చెపుతాం) హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లో గల సంధ్యా థియేటర్ ఘటనపై సినీ నటుడు అల్లు అర్జున్ హైకోర్టును ఆశ్రయించారు. సంధ్య థియేటర్ ఘటన కేసును కొట్టివేయాలని హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ ఘటనకు సంబంధించి తనపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైందని, ఈ కేసును కొట్టివేయాలని కోరారు.

## కాంగ్రెస్ కార్యకర్తలను ఆదుకుంటున్న ఎండి అక్బర్ అలీ



సంస్థాన్ నారాయణపురం డిసెంబర్ 11 (నిజంచెప్పుతాం): సంస్థాన్ నారాయణపురానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త దోశర్ల సత్యనారాయణ ఇటీవల స్వర్గస్తులు అయ్యారు. ఈ నేపథ్యంలో విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎండి అక్బర్ అలీ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతు,కార్యకర్తకు అండగా నిలబడుతూ సహాయం అందించారు. ఈ కారిక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు బల్గురి శివ కుమార్,అబ్బనగో వంశీ,బల్గురి నవీన్,పెద్దగోని నరేష్,దోశర్ల బిక్షమయ్య,దోశర్ల కర్ణ,దోశర్ల రాజశేఖర్, పాల్గొనడం జరిగినది.

## చౌటుప్పల్ కూరగాయల మార్కెట్ కు వేలం పాట నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేత

చౌటుప్పల్,ఆగస్టు 11(నిజం చెపుతాం):చౌటుప్పల్ మున్సిపాలిటీకి చెందిన కూరగాయల మార్కెట్ ద్వారా ప్రభుత్వానికి వచ్చే ఆదాయాన్ని గండి కొట్టే అక్రమార్కులపై తక్షణ చర్యలు చేపట్టాలని,కోర్టులో ఉన్న మార్కెట్ కు సంబంధించిన కేసును త్వరితగతిన తీర్పును వెలువరించేలాగా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నరసింహారెడ్డికి వినతి పత్రం అందజేశారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో గల ప్రభుత్వ మడగెలలో కూరగాయల మార్కెట్ ను ప్రభుత్వ మదిగెలలో ఉన్నటువంటి వారు చాలా సంవత్సరాల నుండి ప్రభుత్వానికి ఎలాంటి అద్దెలు చెల్లించకుండా ఇష్టారీతిన కొందరు దళారులు కూరగాయల మార్కెట్ దుకాణాలను తమ సొంత ఆస్తిగా భావించి,ఒక్కొక్క మడిగను దాదాపు 30 వేల రూపాయలకు బయటికి వ్యక్తులకు కిరాయికి ఇచ్చి తమ జేబులు నింపుకుంటూ మున్సిపాలిటీకి నెల నెల చెల్లించవలసిన అద్దె చెల్లించకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టడం జరుగుతుందన్నారు. కూరగాయల మార్కెట్ లో



తరతరాలుగా ఒక వర్గానికి చెందిన నాలుగు కుటుంబాలే దుకాణాలు నిర్వహిస్తున్నారన్నారు. మున్సిపాలిటీ (ప్రజల)ఆస్తులను వేరే వ్యక్తులకు కిరాయికి ఇచ్చే అధికారం వీరికి ఎవరిచ్చారు అని అన్నారు. మున్సిపాలిటీకి సంబంధించిన మడుగెలను ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి బహిరంగ వేల వేస్తారని,మరి ఈ కూరగాయల మార్కెట్లో ఉన్న మదిగెలను వేలం వెయ్యకుండా, తరతరాలు వాళ్లే కాకుండా వేరే వ్యక్తులకు కూడా అవకాశం ఇవ్వాలని కోరారు. మున్సిపల్ మడిగెలలో రికార్డు ప్రకారం ఉన్నటువంటి వారు కాకుండా కొందరు అక్రమార్కులు అక్రమంగా నిర్వహిస్తున్న కూరగాయల మార్కెట్ పై చర్యలు తీసుకొని,తక్షణమే పాత పద్ధతిని రద్దుచేసి మళ్లీ వేలంపాట నిర్వహించి రైతులకు,నిరుద్యోగ యువత యువకులకు అవకాశం కల్పించాలని కోరారు. అలాగే దుకాణాలను కిరాయికి ఇచ్చి, సొమ్ము చేసుకుంటున్న వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకొని కొత్తగారికి అవకాశం ఇవ్వాలని మున్సిపల్ కమిషనర్ మరియు మున్సిపల్ చైర్మన్, పాలకవర్గానికి మున్సిపాలిటీ ప్రజలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి భాస్కర్ గౌడ్,ఎండి చాంద్ పాషా,కే. శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఓసి చెక్కు అందజేత



వలిగొండ డిసెంబర్ 11 (నిజం చెపుతాం)మండలంలోని రెడ్లరేపాక గ్రామానికి చెందిన కందుల కృష్ణమూర్తికి పంజాగుట్ట నిమ్స్ హాస్పటల్ లో వెన్నెముక సర్జరీ నిమిత్తము రెండు లక్షల యాభై వేల రూపాయల ఎల్ఓసి చెక్కు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆయన నివాసంలో బుధవారం బాధిత కుటుంబ సభ్యుడు జంగయ్యకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అందరికీ అన్ని విధాలుగా చేదోడు వాదోడుగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్లరేపాక మాజీ సర్పంచ్ మాద లావణ్య శంకర్ గౌడ్, ఉక్కుర్తి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్టలో అయ్యప్ప స్వాముల ప్రత్యేక గిరి ప్రదక్షిణ

**- పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య**
**- పెద్ద సంఖ్యలో హాజరైన అయ్యప్ప స్వాములు**
**- ప్రత్యేక ఏర్పాట్లు చేసిన దేవస్థానం**

యాదగిరిగుట్ట,డిసెంబర్11(నిజంచెపుతాం) యాదగిరిగుట్టలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం బుధవారం అయ్యప్ప స్వాములకు ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన గిరిప్రదక్షిణ అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. స్వామివారి మహిమానిత్వాన్ని ఆలయ చరిత్రలోనే మొట్టమొదటిసారిగా అయ్యప్ప మాలదారుల కోసం ప్రత్యేక గిరి ప్రదక్షిణ నిర్వహించి అందులో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. స్వామి వారి దర్శనాన్ని ప్రత్యేకంగా మాలాధారణ వేసిన అయ్యప్ప స్వాములకు కల్పించడం గొప్ప విషయం అన్నారు. అయ్యప్ప మలదరణ వేసుకోవడం గొప్ప వరమన్నారు. తెల్లవారుజామున ప్రారంభమైన ఈ అయ్యప్ప స్వాముల మహా గిరిప్రదక్షిణకు సుమారు పదివేలకు పైగా అయ్యప్ప స్వాములు, సాధారణ భక్తులు హాజరయ్యారు. పట్టణంలోని వైకుంఠ ద్వారం వద్ద ప్రారంభమైన ఈ గిరిప్రదక్షిణ అయ్యప్ప స్వామి భజనలతో లక్ష్మీ నరసింహ స్వామి వారి



సంకీర్తనలతో కొనసాగింది. కళాకారులు భజన మండలి వారు కూడా స్వామివారి కీర్తనలు ఆలపిస్తూ అయ్యప్ప స్వామి పాటలు పాడుతూ గిరిప్రదక్షిణలో పాల్గొన్నారు. దేవస్థానం ఇందుకోసం ప్రత్యేక ఏర్పాటు చేసింది. వైకుంఠ ద్వారం వద్ద కళాకారుల కోసం ప్రత్యేక వేదికను అదే విధంగా లైటింగ్ ఏర్పాటు చేశారు. అయ్యప్ప స్వాముల గిరిప్రదక్షిణ అంగరంగ వైభవంగా కొనసాగి తిరిగి స్వామివారి పాదాలు ఉన్న వైకుంఠ ద్వారం వద్దకు చేరుకుంది. అక్కడి నుండి అయ్యప్ప భక్తులు కొండపైకి చేరుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. గిరిప్రదక్షిణ చేసిన అయ్యప్ప స్వాములకు స్వామివారి ప్రత్యేక దర్శనాన్ని



కల్పించారు. గర్భాలయ దర్శనం చేసుకున్న అయ్యప్ప స్వాములు స్వామివారికి మొక్కులు చెల్లించుకుని పూజలు చేశారు. అయ్యప్ప స్వాములకు స్వామివారి ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా అయ్యప్ప భక్తులు మాట్లాడుతూ దేవస్థానం వారు చేసిన ఏర్పాట్లు అద్భుతంగా ఉన్నాయన్నారు.. ఇందుకు దేవస్థానం వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. అయ్యప్ప స్వాములు మహాగిరి ప్రదక్షిణతో యాదగిరిగుట్టలో ఆధ్యాత్మికవాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ఈవో భాస్కరరావు, అధికారులు పాల్గొన్నారు.

## బుడిగపాక అంజయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



మునుగోడు నవంబర్ 11 (నిజం న్యూస్): మునుగోడు మండలం చోల్లేడు గ్రామానికి చెందిన బుడిగపాక అంజయ్య మరణించడం జరిగింది వారి దశదినకర్మలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా 4000 రూపాయలు 50 కేజీల బియ్యం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బొడ్డు రవి, ముప్పా వెంకటరెడ్డి, గోదల సాగర్ రెడ్డి, హరీష్ రెడ్డి, గాదుగోని సత్యనారాయణ, వనం భిక్షం, బొడ్డు శ్రావణ్, బైరుగొండ శంకరయ్య, బైరుగొండ వెంకన్న, ఉడుగుండ్ల రాములు తదితరులు పాల్గొన్నారు...

## రాజకీయాల నుండి తప్పుకొని గొంగిడి దంపతులు తమ నిజాయితీని నిరూపించుకోవాలి...

**- తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్...**
**- ఎరుకల వెంకటేష్ గౌడ్ డిమాండ్.....**

తుర్కపల్లి, డిసెంబర్ 11(నిజం చెపుతాం) :తపాస్ పల్లి రిజర్వాయర్ నుండి ఆలేరు నియోజకవర్గానికి సాగు నీరు తీసుకువస్తే తాము రాజకీయాల నుండి తప్పుకుంటామని ఇటీవల తాము చేసిన వ్యాఖ్యలకు కట్టుబడి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి దంపతులు రాజకీయ సన్యాసం స్వీకరించి, తమ నిజాయితీని నిరూపించుకోవాలని తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బుధవారం నాడు మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ గత రెండు పర్యాయాలు ఆలేరు ఎమ్మెల్యేగా పనిచేసిన గొంగిడి సునీత మహేందర్ రెడ్డి తపాస్ పల్లి రిజర్వాయర్ అనేది ఆలేరు నియోజకవర్గానికి తలాపునే ఉన్నప్పటికీ కూడా అట్టి నీటిని తీసుకురాకుండా తమ రాజకీయ పబ్బం



గడుపుకోవటం కోసం హరీష్ రావు సిద్దిపేటకు నీటిని తరలిస్తుంటే కల్లప్పగించి చూశారే తప్ప ఏం చేశారని విమర్శించారు పది సంవత్సరాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి చేసిన అభివృద్ధిని మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలన్న ఒక్క సంవత్సరంలోనే చేస్తుంటే జీర్ణించుకోలేక ఆయనపై తమ అసుయను అసత్యపు ఆరోపణలు చేస్తూ నియోజకవర్గంలో గందరగోళం సృష్టించేందుకు కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తన కూతురుగా ప్రచారం చేసుకొని ఆలేరు నియోజకవర్గం అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చినప్పటికీ గొంగిడి దంపతులు నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి సారించకుండా తమ సొంత ప్రయోజనాల కోసం పదవులను ఉపయోగించుకున్నారని ఆరోపించారు. ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలన్న అను నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి కష్ట సుఖాలలో భాగస్వామ్యం అవుతూ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేస్తుంటే జీర్ణించుకోలేకనే ఆయన పై అసత్యపు విమర్శలు చేయడం సమంజసం కాదని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే ఐలన్నకు అన్ని వర్గాల ప్రజల మద్దతును చూసి తట్టుకోలేక అసత్యపు ఆరోపణలు చేస్తే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

## ఆడపడుచు పెళ్లికి ఏజేఆర్ చేయూత





వలిగొండ డిసెంబర్ 11 (నిజం చెపుతాం)మండల పరిధిలోని పహిల్వాన్ పూర్ గ్రామానికి చెందిన లక్ష్మమ్మ-శంకరయ్యల కుమార్తె రేఖ వివాహ వేడుకల్లో నాగిరెడ్డిపల్లి జేజేఆర్ ఫంక్షన్ హాల్లో మరియు వట్టిపల్లి మంగమ్మ-రఘుపతి కుమార్తె మౌనిక వివాహ వేడుక వలిగొండ శివసాయి ఫంక్షన్ హాల్ లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించి వారి కుటుంబ సభ్యులకి ఏజేఆర్ ఫౌండేషన్ సహకారంతో అధినేత ఎలిమినేటి జంగారెడ్డి చెరో పదివేల రూపాయల చొప్పున 20,000/-రూపాయల ఆర్థిక సహాయాన్ని అందివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు, గ్రామ యువత ఏజేఆర్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్బిఐ గుర్తింపు పొందిన సంస్థ లలోనే పొదుపు చేసుకోవాలి

**- ఎల్ డి ఎం శివరామకృష్ణ.**

యాదగిరిగుట్ట, డిసెంబర్ 11(నిజం చెపుతాం) :సోసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ అనే స్వచ్ఛందా సేవ సంస్థ ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట మండలం కచారం గ్రామం లో ఏర్పాటు చేసిన ఆర్థిక అక్షరస్యత పై అవగాహనా కార్యక్రమనికి ముఖ్య అతిథిగా యాదాద్రి భువనగిరి జిల్లా ఎల్ డి ఎం శివ రామకృష్ణ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ...ప్రతి ఒక్కరూ ఆర్థికం ఎదగాలి అంటే ముందుగ వస్తున్న ఆదాయం నుండి పొదుపు చేసుకోవటం అలవాటు చేసుకోవన్నారు. ఆ పొదుపు ఆర్ బి ఐ గుర్తింపు పొందిన సంస్థ లలో మాత్రమే చేసుకోవాలని, ప్రవేట్ వ్యక్తులను గని సంస్థలను గని నమ్మి మోసపోవద్దని అన్నారు. వృధా ఖర్చులు చేయకుండా తమ కుటుంబ అవసరాల కోసం మాత్రమే డబ్బులు ఖర్చులు పెట్టుకుని మిగతా డబ్బులు పొదుపు చేసుకోవాలన్నారు. ముఖ్యంగ మహిళలు స్వయం సహాయక సంఘాల నుండి తీసుకునే రుణాలు,ఆదాయ వనరులు పెంచుకునే విధంగా ఉండలని అని అన్నారు. అనంతరం ఎస్ ఎస్ టి కౌన్సిలర్ నాగరాజు మాట్లాడుతూ...బ్యాంకు ఖాతా లేకాకుంటే జరిగే నష్టాలను గురుంచి వివరిస్తూ,బ్యాంకు లో ఖాతా తెరవటం తో కలిగే



ప్రయోజనాలు,రుణాలు,సాధారణ భద్రత పథకాలు ఖాతా దారునికి లభిస్తాయని,18 సంవత్సరాలు ఉన్న ప్రతి ఒక్కరూ భద్రత పథకాలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ పంచాయితీ సెక్రటరీ దివ్య,యాదగిరిగుట్ట కెనరా బ్యాంకు మేనేజర్, తుర్కపల్లి ఆర్థిక అక్షరస్యత కేంద్రం నోడల్ ఆఫీసర్ సతీష్,ఏపీజీవీబీ బ్యాంకు ఫీల్డ్



ఆఫీసర్ ప్రత్యుష్ ,పోస్ట్ ఆఫీస్ బ్రాంచ్ మేనేజర్ మహిళా సమాఖ్య కేంద్రం సి సి ఉపేందర్ , సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ సంస్థ కౌన్సిల్లర్స్ నవీన్, సాయి కుమార్, బ్యాంకు మిత్ర మాలతీ, వి ఓ ఏ సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## చల్లూరు బీజేపీ బూత్ అధ్యక్షుల నియామకం



రాజపేట,డిసెంబర్11(నిజంచెపుతాం)రాజపేట మండలం చల్లూరు గ్రామంలో బీజేపీ సీనియర్ నాయకులు తాజా మాజీ ఉప సర్పంచ్ బింగి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షుడు దాచేపల్లి రాజు సమక్షంలో 107,108 బూత్ లకు నూతన అధ్యక్షులను ఎన్నుకున్నారు. 107 బూత్ అధ్యక్షుడిగా గంగు జలెందర్ రెడ్డి,108 బూత్ అధ్యక్షుడుగా ఉచ్చేంతల రాజు స్వామి లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా దాచేపల్లి రాజు మాట్లాడుతు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపి అభ్యర్థుల గెలుపుకు కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో బూర్గు శేఖర్ రెడ్డి,కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు మెండు భగవాన్ రెడ్డి, పెంట నాగరాజు,మహేశ్వరం సిద్దులు,సుధాకర్,గణేష్,వినోద్, ఉప్పల కిరణ్,మల్లేశం,సార్ల రాదాకృష్ణ,ఉచ్చేంతల గణేష్, పెంటభాస్కర్,వల్లకాటి శ్రీనుతదితరులు పాల్గొన్నారు

## భారీ గేట్లను అందజేసిన ప్రభుత్వ విప్..

**- కృతజ్ఞతలు తెలిపిన రెండు గ్రామాల ప్రజలు.**



తుర్కపల్లి,డిసెంబర్11(నిజం చెపుతాం) :తుర్కపల్లి మండలం వేల్పుపల్లి గ్రామ చౌరస్తాలో ప్రతిరోజు యాక్సిడెంట్లు జరుగుతున్నాయని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కు చరవాణి ద్వారా తెలియజేయటం తో వెంటనే స్పందించి రెండు భారీ గేట్లను అందజేసినట్లు ఓబీసీ జిల్లా కోఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య తెలిపారు. ఈ సందర్భంగా వేల్పుపల్లి, దత్తాయిపల్లి గ్రామస్తులు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో జేరిపోతుల చంద్రయ్య, గుంటి రాజు ,దేవరుప్పుల ప్రవీణ్ కుమార్, దేవరుప్పల శీను, వేల్పుపల్లి, దత్తాయపల్లి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ పై దాడిని ఖండిస్తున్నాం

**- నారాయణపురం మండల ప్రెస్ క్లబ్**



సంస్థాన్ నారాయణపురం,డిసెంబర్11, (నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం సినీ నటుడు మోహన్ బాబు జర్నలిస్ట్ పై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని నారాయణపురం మండల ప్రెస్ క్లబ్ కమిటీ వారు తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ జర్నలిజంలో ఇది ఒక చీకటి రోజు అని అభివర్ణించారు. ఇకముందు జర్నలిస్టులపై ఇలాంటి దాడులు జరగవద్దని ప్రభుత్వానికి తెలియజేశారు. నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బుగ్గ రాములు,సింగం కృష్ణ,కృష్ణ కుమార్,చిలువేరు జంగయ్య,చిలుకూరు శ్రీనివాస్,గజం శ్రవణ్,మహ్మద్ కైసర్,దువ్వ నవీన్,పత్రిక విలేకరులు,తదితరులు పాల్గొన్నారు.

# మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

## - అడిషనల్ డిఆర్డిఓ గుర్రం సురేష్.

తుర్కపల్లి,డిసెంబర్11(నిజం చెపుతాం) :వరల్డ్ టాయిలెట్స్ డే కాంపెయిన్, హ్యూమన్ రైట్స్ డే సందర్భంగా తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామపంచాయతీ లో వ్యక్తిగత మరుగుదొడ్డిని పరిశుభ్రంగా నిర్వహిస్తున్న కుటుంబాలను అడిషనల్ డిఆర్డిఓ గుర్రం సురేష్ ,ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి లు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరల్డ్ టాయిలెట్స్ డే ను ఉద్దేశించి గ్రామాల్లో ప్రజలందరూ కూడా తమ యొక్క మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు



పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, తడి చెత్త ,పొడి చెత్తను వేరువేరుగా గ్రామపంచాయతీ ట్రాక్టర్ కు అందించాలని, ప్రతి ఇంటి బయట ఇంకుడు గుంతను నిర్మించుకోవాలని అన్నారు. తద్వారా బృగర్భ జలాలు పెరుగుతాయని తద్వారా భవిష్యత్తు తరాలకు నిరంధించిన వారం అవుతామని అన్నారు. గ్రామంలోని ప్రజలందరూ కూడా మన గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకొనుటకు వీధుల్లో ఎక్కడ కూడా చెత్త, నీరు నిలువ ఉండకుండా తమ వంతు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో లింగంపల్లి నరసయ్య ,పంచాయతీ కార్యదర్శి నాగరాజు,శ్రీశైలం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో యువజన క్రీడలు



ఆలేరు డిసెంబర్ 11 (నిజం చెపుతాం) డిసెంబర్ 14 మరియు 15 తేదీలలో నెహ్రూ యువ కేంద్రం నల్లగొండ వారి సౌజన్యంతో ఆలేరు ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో యువజన క్రీడలు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు నిర్వహిస్తున్నట్లు ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షులు పూల నాగయ్య తెలిపారు.ఇట్టి క్రీడలు వాలీబాల్, కబడ్డీ,100 మీ రన్నింగ్,లాంగ్ జంప్,షార్ట్ కట్,డిస్కస్ ఇందులో పాల్గొను క్రీడాకారులు 14 తారీకు ఉదయం 10 గంటలకు స్థానిక జడ్పిహెచ్ఎస్ ఆలేరు క్రీడా మైదానం నందు రిపోర్ట్ చేయవలసిందిగా క్రీడాకారులను కోరారు.

# మీడియా పై దాడిని తీవ్రంగా ఖండించిన బెజాడి కుమార్



ఆలేరు డిసెంబర్ 11 (నిజం చెపుతాం) హైదరాబాదులో సినీ నటుడు మోహన్ బాబు ఇంటి వద్ద కుటుంబ కలహాలతో గొడవ జరుగుతున్న విషయం తెలిసి వెళ్లిన మీడియా మిత్రులపై మరియు టీవీ9 విలేకరి పై వృత్తిపరంగా వార్తలు కవర్ చేయడానికి వెళ్లిన వ్యక్తిపై ఆవేశంగా మోహన్ బాబు,లోగోని లాక్కొని దౌర్జన్యం చేసి కొట్టి తీవ్రంగా గాయపరచటాన్ని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తీవ్రంగా ఖండించింది.తన ఇంట్లో సమస్యలు తాను పరిష్కరించుకోవాలి గాని,బయట వ్యక్తులపై దాడి చేసి దీని నుండి తప్పించుకోవడానికి ఆరోగ్యం బాలేదనే పేరుతో హాస్పటల్ కి వెళ్ళటం కేసుల నుండి తప్పించుకోవడానికి చేసే నాటకం తప్ప మరొకటి కాదని అన్నారు.కాలయాపన చేసి ఈ గొడవ నుండి కేసు నుండి బయట పడటానికి ప్రయత్నం తప్ప మరొకటి కాదన్నారు.అంత సీనియర్ నటుడు పైగా రాజకీయ నాయకుడు ఇలా చేయడం ఏంటని తనకి ఏమైనా అయ్యుంటే పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు...?తక్షణమే ఆయనపై వెంటనే హత్యాయత్నం కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేసిన బేజాడి కుమార్ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భువనగిరి డివిజన్ కార్యదర్శి.

# కుల గణన ఆధారంగానే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలి



హుజూర్ నగర్ డిసెంబర్ 11 నిజం చెపుతాం బీసీ నేత ధనుంజయ నాయుడు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత 6వ తేదీ నుంచి కులగణన చేసిన రాష్ట్ర ప్రభుత్వం ఆ గణన ఆధారంగానే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు వ్యాఖ్యానించారు. బుధవారం నాడు ఆయన హుజుర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో విడుదల చేసిన పత్రికా ప్రకటనలో... 1931వ సంవత్సరంలో బ్రిటిష్ ప్రభుత్వం చేసిన కుల గణన చివరిదని, అప్పటినుంచి ఎన్నికైన అన్ని ప్రజా ప్రభుత్వాలు బీసీలను మోసం చేస్తూ కాలం వెళ్ళబుచ్చారని, దేశవ్యాప్తంగా రాష్ట్ర వ్యాప్తంగా అనేక విధాలుగా ప్రభుత్వాలపై ఒత్తిడి తేవడంతో పాటు వివిధ రూపాల్లో ఆందోళనలు చేయడం ద్వారా ఎట్టకేలకు దిగివచ్చిన ప్రభుత్వాలు ఇటీవల కాలంలో బీహార్లోనూ ఆంధ్రప్రదేశ్లోనూ బీసీ కుల గణన చేపట్టారని ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం కూడా ముందుకు వచ్చి కుల గణన చేయడంహర్షణీయం అని ఆయన అన్నారు కేంద్ర ప్రభుత్వ0 కూడాస్పందించి 2025 సంవత్సరంలో జరగనున్న జనగణలలో కుల గణన చేపట్టాలని, కులగణన తర్వాత ఆయా కులాల జనాభా నిష్పత్తి ప్రకారం బడ్జెట్లో నిధులతో పాటు చట్టసభల్లో కూడా జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. వాస్తవానికి భారతదేశంలో 2021 ప్రారంభంలోనే జనగణన చేపట్టాల్సి ఉండగా కోవిడ్ మహమ్మారి విజృంభించడం వల్ల జనగణన వాయిదా వేశారని 2011లో జనగణన చేశారని ఆ తర్వాత మళ్లి జనాభా గణన జరగలేదని వివిధ రాజకీయ పార్టీలు బీసీ సంఘాలు నిరంతరం జనాభా గణ జరపాలని డిమాండ్ చేస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం అలాంటి చర్యలు చేపట్టక పోవడం విచారకర ఆయన అన్నారు ప్రభుత్వాలు ప్రకటించే నామినేటెడ్ పోస్టుల్లో కూడా బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని అన్ని రకాల కాంట్రాక్టు లలో కూడా బీసీలకు 50% రిజర్వేషన్ ఏర్పాటు చేయాలని ఆయన కోరారు

# కేసీఆర్ ను విమర్శించే హక్కు బీర్ల ఐలయ్య కు లేదు.. కర్రె వెంకటయ్య



యాదగిరిగుట్ట,డిసెంబర్11(నిజం చెపుతాం)మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఏనాడు పాల్గొనని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ఉద్యమించిన కేసీఆర్ను విమర్శించే హక్కు లేదని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కర్రె వెంకటయ్య, సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి అన్నారు. యాదగిరిగుట్టలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావు, కవిత, గొంగిడి సునితామహేందర్‌రెడ్డిలపై మాట్లాడే ముందు ఆలోచించాలని, 2001 నుంచి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం పదవులను త్యాగం చేశారని గుర్తు చేశారు. ఏనాడు తెలంగాణ కోసం ఉద్యమంలో పాల్గొనని బీర్ల ఐలయ్య ఉద్యమకారులైన కేసీఆర్, కేటీఆర్, గొంగిడి సునితామహేందర్‌రెడ్డిలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తు ఊరుకోమన్నారు. ఆలేరు నియోజకవర్గంలోని బొందుగులకు గొంగిడి సునిత ఎమ్మెల్యేగా ఉన్న కాలంలోనే కొన్నె చెరువులో నుంచి తప్పాసుపల్లి నీళ్ళు తీసుకువచ్చిందన్నారు. ఇప్పుడేదే తామే నీళ్ళను తీసుకువస్తున్నామని బీర్ల ఐలయ్య అసత్య ప్రచారం చేసుకుంటున్నారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు లేకుండా ఆలేరుకు నీళ్ళు వచ్చాయా అని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టును కేసీఆర్ నిర్మాణం చేయడంతోనే మల్లన్న సాగర్, కొండపోచమ్మ రిజర్వాయర్ల నుంచి ఆలేరుకు గోదావరి జలాలు వస్తున్నాయని పేర్కొన్నారు. బీర్ల ఐలయ్య నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలన్నారు. కాంగ్రెస్‌లో ఉన్న నాయకులు సైతం గొంగిడి సునితామహేందర్‌రెడ్డిలపై మరో సారి అనుచిత వ్యాఖ్యలు చేస్తే గ్రామాల్లోనే బుద్ది చెబుతామన్నారు.ఈ సమావేశంలో కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ బాబా, బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రం, ఆరె శ్రీధర్‌గౌడ్,కార్యదర్శులు పేరబోయిన సత్యనారాయణ, కొన్యాల నర్సింహారెడ్డి, దండబోయిన వీరేశం, గ్యాదపాక క్రాంతి, ఎస్‌కే దావూద్, యూత్ వైస్ ప్రెసిడెంట్ శారాజీ రాజేష్, నాయకులు నజీర్, చిరంజీవి తదితరులుపాల్గొన్నారు.

# హౌసింగ్ బోర్డులో జరుగుతున్న అండర్ గ్రౌండ్ పైప్ లైన్ పనులలో నాణ్యతను పాటించి త్వరగా పూర్తి చేయాలి

## - టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో డిసెంబర్ 11(నిజం చెపుతాం)భువనగిరి మున్సిపల్ పరిధిలోని స్థానిక హౌసింగ్ బోర్డు కాలనీలో గత నెల రోజులుగా నడుస్తున్నటువంటి అండర్గ్రౌండ్ డ్రైనేజీ పైప్ లైన్ పనుల నేడు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ గారు పంచాయత్రాజ్ అధికారులతో కలిసి పర్యవేక్షించారుఇట్టి సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గత నెల రోజులుగా జరుగుతున్న అండర్ గ్రౌండ్ పైప్ లైన్ పనుల విషయంలో నాణ్యతను పాటించి త్వరగా పూర్తి చేయాలని మరియు సీసీ రోడ్డును కూడా నాణ్యతతో కూడిన పనిని చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని,గత 30 సంవత్సరాలుగా కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని ఇప్పుడు దాదాపు డ్రైనేజీ సమస్య పరిష్కారం అయ్యే విధంగా పనులు సాగుతున్నాయని ప్రభుత్వం నుండి ఇంకా ఏవైనా పనులు మిగిలి ఉంటే వాటికి నిధులు తీసుకువస్తామని అన్నారుఇట్టి కార్యక్రమంలో ఏ ఈ ప్రసాద్,కాంట్రాక్టర్ సూదగాని మల్లేష్, నాయకులు శేఖర్,పరమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరెగూడెం గ్రామంలో అండర్ డ్రైనేజ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## - సిపిఎం పార్టీ డిమాండ్



మోటకొండూరు: డిసెంబర్ 11(నిజం చెపుతాం)మోటకొండూరు మండల పరిధిలోని ఆరెగూడెం గ్రామంలో వివిధ కాలనీలో నెలకొన్న ప్రధాన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొలగాని జయ రాములు సీపీఎం మండల కార్యదర్శి కొల్లూరు అంజనేయులు ప్రభుత్వాన్ని కోరారు. సిపిఎం పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఇంటింటికి సిపిఎం కార్యక్రమంతో పాటు కాలనీలో సమస్యలపై సర్వే నిర్వహించి వివిధ గ్రామంలోని కాలనీలలో సమస్యలను గుర్తించడం జరిగిందని ప్రధాన సమస్య అండర్ డ్రైనేజీ వెంటనే నిర్మించాలని కొన్ని వీధులలో సిసి రోడ్లు పోసినప్పటికీ అండర్ డ్రైనేజీ లేకపోవడం వలన వర్షం పడ్డప్పుడు రోడ్ల మీద నీళ్లు నిలవడంతో కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నారని అదేవిధంగా ఇంకుడు గుంతలు పూర్తిగా నిండడంతో వాటర్ రోడ్ల మీద ప్రవహించే పరిస్థితి ఉన్నదని మురుగు దుర్వాసనతో దోమలు సంచరించడంతో డెంగ్యూ మలేరియా వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉందని కాలనీవాసులు పిల్లలు అనారోగ్య బారిన పడుతున్నారని అన్నారు. హైమక్స్ లైట్ ఏరియా నుండి స్థానిక ఎల్లమ్మ టెంపుల్ వరకు సిసి రోడ్డు పునర్నిర్మించాలని గ్రామంలో పూర్తికాని వీధులలో సిసి రోడ్లు పూర్తిగా నిర్మించాలని ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని ప్రకటించిన ప్రభుత్వం గ్రామాల్లో అన్ని రాజకీయ పార్టీలతో ఇందిరమ్మ కమిటీలు వేసి దాని ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేయాలని సూచించారు గత పది సంవత్సరాల నుండి కొత్త రేషన్ కార్డులు లేవని పుట్టిన పిల్లల ఐదు నుండి పది సంవత్సరాలు అయినప్పటికీ పేర్లు నమోదు చేయలేదని కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలి అందులో పిల్లల పేర్లు నమోదు చేయడం కోసం ఆన్లైన్ సైటు ఓపెన్ చేసి ప్రభుత్వ అధికారులు ఈ సమస్య తీర్చాలని అన్నారు. అసంపూర్తిగా ఉన్న స్మశాన వాటిక వైకుంఠ దామం పూర్తి స్థాయిలో నిర్మించి ప్రారంభించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు వడ్డెబోయిన మహేందర్, గ్రామ శాఖ కార్యదర్శి కొల్లూరి రమేష్,కొల్లూరు నారాజు,కొల్లూరు వరప్రసాద్, కాలనీవాసులు గాధగాని నరసింహులు,బరిగెల భాను,పుల్లె కృష్ణ,పుల్లె రాములు,సిద్ధులు, మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్తిలో అధిక సాంద్రత పద్ధతి సాగు పై శిక్షణ కార్యక్రమం





పెన్ పహాడ్ డిసెంబర్ 10 నిజం చెపుతాం: పత్తిలో అధిక సాంద్రత పద్ధతి సాగుపై శిక్షణ కార్యక్రమము మండల పరిధిలోని సింగారెడ్డి పాలెం లో కృషి విజ్ఞాన కేంద్రం గడ్డిపల్లి వారు పెన్పహాడ్ మండలములోని సింగారెడ్డిపాలెం లో ప్రత్తిలో అధిక సాంద్రత పద్ధతి సాగు పై శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు కేవీకే సస్య రక్షణ శాస్త్రవేత్త డి ఆదర్శ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా కేవీకే సస్య రక్షణ శాస్త్రవేత్త డి ఆదర్శ్ మాట్లాడుతూ అధిక సాంద్రత పద్ధతి పత్తి సాగు అవలంబించడం ద్వారా జాతీయ ప్రతి పరిశోధనా స్థానం నాగపూర్ వారు, ఎంపిక చేసిన సూర్యాపేట జిల్లా రైతుల ఖాతాలోకి నేరుగా విత్తనాలకు అయ్యే ఖర్చు, మొక్క శాకీయ పెరుగుదలను నివారించడానికి వాడే మెపిక్వాటుక్లోరైడ్ (చమత్కార్) మందు ఖర్చు, సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టడం ద్వారా అయ్యే ఖర్చు సుమారుగా ఒక ఎకరానికి 5000 రూపాయల వరకు రైతు ఖాతాలోకి నేరుగా వేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే అధిక సాంద్రత పద్ధతిలో చీడ పీడల యాజమాన్యం గురించి చేపట్ట వలసిన సస్యరక్షణ చర్యలు అయిన లింగాకర్షణ బుట్టలు, జిగురు అట్టలు (నీలం, పసుపు మరియు తెలుపు రంగులు), సోలార్ దీపపు ఎర, వాటిని వాడుకునే విధానములు గురించి రైతులకు తెలిపారు. ప్రస్తుతం గులాబి రంగు పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నందున దాని నివరణకు తగిన యాజమాన్య పద్ధతులు పాటించాలని తెలిపారు. అదేవిధంగా ఎరువుల యాజమాన్యం మరియు మొక్క ఎదుగుదల నియంత్రకాలైన మెపిక్వాటు క్లోరైడ్ (చమత్కార్) దాని యొక్క ఉపయోగాలు మరియు రైతుల సందేహాలకు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. అలాగే ప్రత్తి తీత అనంతరం ప్రత్తి కట్టెలను కాల్చకుండ కాటన్ ష్రెడ్డర్ ను ఉపయోగించి ప్రత్తి కట్టెలను ముక్కలుగా చేసుకొని అదే నేలలో కలియ దున్నితే నేల యొక్క సారం పెరగడమే కాకుండా గులాబి రంగు పురుగు ఉనికిని కూడా నివారించుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డి ఆదర్శ్, ఫీల్డ్ అసిస్టెంట్ సంతోష్ మరియు 32 మంది రైతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జడ్పీ.హెచ్.ఎస్. గర్ల్స్. హుజూర్ నగర్ పాఠశాలలో "భారతీయభాషోత్సవం కార్యక్రమం



హుజూర్ నగర్ డిసెంబర్ 11 నిజం చెపుతాం ప్రముఖ కవి 'సుబ్రహ్మణ్య భారతి' జన్మదినం సందర్భంగా 'భాష ద్వారా ఐక్యత' అనే నేపథ్యంలో పాఠశాల స్థాయిలో వివిధ పండుగలు, వాటి ప్రాముఖ్యత గురించి విద్యార్థినులు చక్కగా మాట్లాడారు. సంస్కృతి, సంప్రదాయాలలో భాగంగా పిల్లలు ఆడి, పాడి ప్రదర్శించారు. దసరా దీపావళి, సంక్రాంతి ,ఉగాది పండుగలను గురించి విద్యార్థినిలు చక్కగా వారి మాటల్లో వివరించినారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె .శైలజ మరియు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కృషి పట్టుదలతో చదివితే దేన్నైనా సాధించవచ్చు



హుజూర్ నగర్ డిసెంబర్ 11 నిజం చెపుతాం కృషి పట్టుదలతో చదివితే దేనినైనా సాధించవచ్చు అని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ డిజిఎం సుధాకర్, అకాడమిక్ కోఆర్డినేటర్ నాగేందర్, ఆర్ఐ సుజిత అన్నారు. పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో 2023 24 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పరీక్షల్లో టెన్ బై టెన్ పాయింట్స్ సాధించిన విద్యార్థులను తల్లిదండ్రులతో కలిపి బుధవారం ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. తోలుతా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులకు కింది తరగతి నుంచి పోటీ పరీక్షల్లో విజయాలు సాధించేందుకు పోటీలను నిర్వహించి వారిని సంసిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థి విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతి కార్యక్రమాలు అందరినీ అలరించాయి. అనంతరం పదవ తరగతి విద్యార్థులకు బోధించిన ఉపాధ్యాయులను సత్కరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ పోసాని వెంకటరమణారావు డీన్ ప్రేమ్ సాగర్, సీ బ్యాచ్ ఇన్చార్జి శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# గోపాలపురం లో మంచినీటి ఎద్దడి

హుజూర్ నగర్ డిసెంబర్ 11 నిజం చెపుతాం మండల పరిధిలోని గోపాలపురం లో 1, 8, 9, 10 వార్డులలో గత పది రోజులుగా మంచినీటి సరఫరా కాకపోవటంతో ఆ ప్రాంతవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ ప్రాంతాలలో రాతి పొరల కారణంగా ఎలాంటి బోర్లు, బావులు లేకపోవటంతో కేవలం గ్రామపంచాయతీ ద్వారా సరఫరా అయ్యే నీటిమీదనే ఈ ప్రాంత వాసులు ఆధారపడుతున్నారు. కానీ గత పది రోజులుగా ఈ ప్రాంతాలలో నీటి సరఫరా లేకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. నీటి సరఫరాను పునరుద్ధరించడంలో అధికారులు అలసత్వం వహిస్తున్నారనీ, కనీసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు అనగా నీటి ట్యాంకర్ల ద్వారా ఆ ప్రాంతాలలో నీటి సరఫరా చేయడంలో స్థానిక అధికారులు పూర్తి నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆ ప్రాంత వాసులు ఆరోపిస్తున్నారు. స్థానిక అధికారుల పనితీరును పర్యవేక్షించాల్సిన ఉన్నతాధికారులు పత్తా లేకుండా పోవడంతో ఈ ప్రాంత వాసులు పడుతున్న అవస్థలు వర్ణానాతీతం అని పలువురు అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా అధికారులు వెంటనే స్పందించి మంచినీటి సరఫరా చేయడానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ఆ ప్రాంత వాసులు కాల్వ శ్రీనివాసరావు, పొదిలి ఏడుకొండలు, మన్నూరి కాశయ్య, పొదిల వెంకటేశ్వర్లు, గరిడేపల్లి రామారావు, కాల్వ రమేష్, షేక్ రఫీ, అనంతు గోపి, తెప్పని అశోక్, మన్నూరి అంజమ్మ, షేక్ ఖాసీం సాహెబ్ ఐల బ్రహ్మం, ఆకుల వెంకన్న ఎల్లుట్ల అంజయ్య, శోభ తదితరులు డిమాండ్ చేశారు.

# కృష్ణా నది లిఫ్ట్ నిర్మాణం కింద భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం గురించి చర్చిస్తున్న ఆర్డీవో శ్రీనివాసులు



పాలక వీడు డిసెంబర్ 11 (నిజం చెపుతాం న్యూస్): జాన్ పహాడ్ గ్రామ సచివాలయంలో నేడు కృష్ణానది లిఫ్ట్ నిర్మాణంలో భూసేకరణలో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం గురించి సంబంధిత రైతులతో హుజూర్నగర్ ఆర్డిఓ కే శ్రీనివాసులు సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎన్ వి సుబ్బారావు పాల్గొని రైతులకు ఎక్కువ మొత్తంలో నష్టపరిహారం ఇవ్వాలని ఆర్డిఓ కి విజ్ఞప్తి చేశారు అవసరమైతే నష్టపరిహారం పెంచే విషయమై రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విన్నవించి నష్టపరిహారం పెంచే విధంగా కృషి చేస్తామన్నారు ఇట్టి కార్యక్రమంలో పాలకవీడు తహసీల్దార్ కమలాకర్ ,పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ వూట్ల వెంకటేశ్వర్లు రైతులు కూరపాటి కోటయ్య, కే పుల్లారావు, కే సైదయ్య, కే నాగేశ్వరరావు, నాగేల్ల సైదయ్య తదితరులు పాల్గొన్నారు

# ఉచిత కంటి వైద్య శిబిరం



పెన్ పహాడ్ డిసెంబర్ 11 నిజం చెబుతాం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు హైదరాబాద్ లోని శంకర కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని మండల వైద్యాధికారి స్రవంతి హాజరై ప్రారంభించారు. ఈ శిబిరంలో 56 మంది కంటి సమస్యలు ఉన్నవారు పాల్గొనగా 53 మందికి ఆపరేషన్ అవసరం ఉండడంతో వారికి ఉచితంగా ఆపరేషన్ చేస్తామని శంకర కంటి ఆసుపత్రి పిఆర్ఓ బాలరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి రాజేష్, స్టాఫ్ నర్స్ సుజాత, హెచ్ఈఓలు చంద్రశేఖర్ రాజు, శ్రీనివాసులు, హెచ్ఎస్ సైదులు, శంకర ఆసుపత్రి వైద్యబృందం, తదితరులు పాల్గొన్నారు

# కోదాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయాన్ని ఇన్స్పెక్షన్ చేసిన మల్టీ జోన్-3 ఐజి పి. సత్యనారాయణ

**- సరిహద్దుల వెంట అక్రమ రవాణా అరికడతాం**

**- పి.సత్యనారాయణ ఐపీఎస్ ఐజి మల్టీజోన్-3**

% కోదాడ న్యూస్ డిసెంబర్ 11, (నిజం చెపుతాం ) సూర్యాపేట జిల్లా కోదాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం ఇన్స్పెక్షన్ కు వచ్చిన ఐజి శ్రీ సత్యనారాయణ ఐపీఎస్ కి జిల్లా అధనపు ఎస్పీ నాగేశ్వరరావు, కోదాడ సబ్ డివిజన్ డిఎస్పి శ్రీధర్ రెడ్డి, రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రజిత రెడ్డి, మునగాల, హుజూర్నగర్ సీఐ లు పుష్పగుచ్చం ఇచ్చి గౌరవ వందనంతో స్వాగతం తెలిపారు. ముందుగా సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం పరిశీలించి కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. కార్యాలయం నందు నిర్వహిస్తున్న పలు రికార్డ్స్ తనకి చేసి సలహాలు అందించారు. రికార్డ్స్ నిర్వహణలో ఎలాంటి లోపాలు ఉండకుండా చూడాలని ఆదేశించారు. సర్కిల్ పరిధిలో ఉన్న ఐదు పోలీస్ స్టేషన్లకు సంబంధించిన భౌగోళిక మ్యాప్స్, నేరాలకు సంబంధించి హిస్టరీ షీట్స్, నేరాల నమోదు లను పరిశీలించినారు. కేసులు పెండింగ్ ఉంచకుండా పని చేయాలని సూచించారు. అనంతరం సబ్ డివిజన్ లో పనిచేస్తున్న సర్కిల్ ఇన్స్పెక్టర్లు, ఎస్సై లతో సమావేశం నిర్వహించడం జరిగింది. కోదాడ సబ్ డివిజన్ ఎక్కువగా ఆంధ్ర సరిహద్దు కలిగి ఉన్నందున సిబ్బంది అందరూ సమాచారం సేకరిస్తూ టీం వర్క్ చేయాలని ఆదేశించారు. ఇక్కడ ఎలాంటి సంఘటన జరిగినా వెంటనే సమాచారం వచ్చేలాగా సమాచార వనరులు బలోపేతం చేసుకోవాలని అన్నారు. అక్రమ రవాణాలను నివారించడం కోసం పటిష్టంగా పనిచేయాలని చెక్పోస్టుల వద్ద అ ప్రమత్తంగా ఉండాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల సమయం రానున్న సందర్భంగా సరిహద్దు ప్రాంత అధికారులతో సమన్వయంతో పని చేస్తూ అక్రమ రవాణాను



నిరోధించాలని కోరారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఈరోజు కోదాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయాన్ని పరిశీలించడానికి రావడం జరిగింది అని కార్యాలయంలో రికార్డ్స్ నిర్వహణ, పోలీసింగ్ నిర్వహణ సక్రమంగా జరుగుతున్న అని సిబ్బందిని, సీఐ రజిత రెడ్డి ని అభినందిస్తున్నాను అని అన్నారు, సరిహద్దు ప్రాంతం ఎక్కువగా ఉన్నందున, సన్న ధాన్యానికి తెలంగాణ ప్రభుత్వం బోనస్ చెల్లిస్తున్నందున మన రాష్ట్రం లోకి ఆంధ్రా నుండి వరిదాన్యం రాకుండా కృషి చేస్తున్నాము అన్నారు. ఇతర శాఖల అధికారులతో కలిసి చెక్ పోస్ట్ ల వద్ద అప్రమత్తంగా పని చేస్తూ ఆంధ్రా వైపు నుండి ఇక్కడికి వరి ధాన్యం రాకుండా రైతులకు అండగా పని చేస్తున్నాం అని అన్నారు. పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా జరగకుండా కృషి చేస్తున్నాము, పిడిఎస్ రైస్ అక్రమ రవాణా పై కేసులు నమోదు చేసి బారిగా బియ్యం స్వాధీనం చేసుకున్నాము, తరచుగా పిడిఎస్ బియ్యం అక్రమ దందా కు పాలడుతున్న నర్సింహారావు, జగదీష్ అనే నిందితులపై పీడీ యాక్ట్



పెట్టడం జరిగినది అని అన్నారు. పిడిఎస్ బియ్యం దందా చేస్తున్న వారిని గుర్తించి సూర్యాపేట జిల్లాలో ఈరోజు మరో 6 గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామని అన్నారు. ఆంధ్రా ఒరిస్సా సరిహద్దు నుండి పెద్ద మొత్తంలో వస్తున్న గంజాయి నిరోధించడం, పోలీసు నిఘా బాగా పెరిగి పెద్దమొత్తంలో తరలించే గంజాయి సీజ్ చేస్తున్నందున నేరస్తులు గంజాయిని కొద్ది మొత్తంలో బైక్ లపై తరలిస్తున్నారు ఇలాంటి దాయినిపై మరింత నిఘా ఉంచాం అన్నారు. ఇసుక అక్రమ రవాణా జరగకుండా చర్యలు తీసుకున్నాం అన్నారు. అక్రమ కార్యకలాపాలను, అక్రమ రవాణాను పటిష్టంగా నిర్మూలిస్తాం అని ఐజి తెలిపినారు. ఐజి వెంట అధనపు ఎస్పీ నాగేశ్వరరావు, కోదాడ సబ్ డివిజన్ డిఎస్పి శ్రీధర్ రెడ్డి, రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రజిత రెడ్డి, మునగాల సీఐ రామకృష్ణా రెడ్డి, హుజూర్నగర్ సీఐ చరమంద రాజు, కోదాడ పట్టణ ఇన్స్పెక్టర్ రాము, సబ్ డివిజన్ స్టేషన్ ల ఎస్ ఐ. లు, సిబ్బంది ఉన్నారు.

# కుష్టు వ్యాధి నివారణకు అందరూ సహకరించాలి




**-మండల వైద్యాధికారి స్రవంతి**

పెన్ పహాడ్ డిసెంబర్ 11 నిజం చెబుతాం:కుష్టు వ్యాధి నివారణకు అందరూ సహకరించాలని మండల వైద్యాధికారి స్రవంతి అన్నారు. మండల పరిధిలోని ఎన్ అన్నారం ఆరోగ్య ఉపకేంద్రం పరిధిలో నిర్వహిస్తున్న కుష్టు వ్యాధి ఇంటింటి సర్వేను బుధవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుష్టు వ్యాధి ప్రాణాంతకమైనది కాకపోయిన నిర్లక్ష్యం చేస్తే శాశ్వత వైకల్యానికి గురవుతారని, సకాలంలో గుర్తిస్తే మందులతో సులువుగా తగ్గించుకోవచ్చని అన్నారు. వ్యాధి లక్షణాలను గుర్తించి వారికి మందులు అందించడానికి సర్వే కొనసాగుతుందని, సర్వే బృందాలు ఇంటింటికి వెళ్లి లక్షణాలను గుర్తిస్తున్నారని అన్నారు. చికిత్సతోపాటు మందులు కూడా అందిస్తున్నామని, చర్మంపై తెల్లని, ఎర్రని రాగి వర్ణంలో స్పర్శ లేకుండా మొద్దుబారిన మచ్చలు ఉన్నా , ముఖంపై నూనె పోసినట్లు, చెవులపై బొడిపెలు కలిగి ఉండడం, ముక్కు నొక్కబడి ఉండడం, నరాల్లో నొప్పి తిమ్మిర్లు వంటివి ఉంటే వైద్య బృందాలను సంప్రదించాలని అన్నారు. వ్యాధిని ప్రారంభదశలోనే గుర్తించి చికిత్స అందిస్తే అంగవైకల్యం రాకుండా నిరోధించవచ్చని తెలిపారు. అనంతరం ఆరోగ్య ఉపకేంద్రంలో జరుగుతున్న జాతీయ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని పరిశీలించి చిన్న పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ప్రతి పిల్లవాడు ఫుల్ ఇమ్యునైజాషన్ అందించేలా చర్యలు చేపట్టాలని, ఏ ఒక్క పిల్లవాడిని కూడా వదిలిపెట్టరాదని ఆయన తెలిపారు. అనాజీపురం ఉపకేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసి కుష్టు వ్యాధి సర్వే రికార్డులను పర్శిలించారు. ఎప్పటికప్పుడు సర్వే వివరాలు రికార్డులలో నమోదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈఓ చంద్రశేఖర్, కమ్యూనిటీ హెల్త్ ప్రొవైడర్ లు పూజ, అనుష, ఏఎన్ఎ

# గణిత టాలెంట్ టెస్టులో టాపర్ గా హరీష్



పెన్ పహాడ్ డిసెంబర్ 11 నిజం చెబుతాం సూర్యాపేట జిల్లా కేంద్రంలో బుధవారం జరిగిన గణిత శాస్త్రం టాలెంట్ టెస్ట్ ఇంగ్లీష్ మీడియం విభాగంలో మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి హరీష్ మెదటి స్థానంలో నిలిచి టాపర్ గా నిలచి, రాష్ట్ర స్థాయి టాలెంట్ టెస్ట్ కి ఎంపికయ్యారు. అదేవిధంగా తెలుగు మీడియం విభాగంలో విద్యార్థి తులసి జిల్లా స్థాయిలో సెకండ్ ప్రైజ్ గెలుచుకున్నారు. ఈ సందర్భంగా వారు జిల్లా విద్యాధికారి అశోక్ చేతుల మీదుగా రూ.1000, 500 నగదు, షీల్డ్, ప్రశంసా పత్రం అందుకున్నారు. జిల్లా స్థాయిలో మొదటి బహుమతి సాధించిన హర్షిత్ మరియు తులసిలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్ రవి, గణిత శాస్త్ర ఉపాధ్యాయులు మనోహర్, భిక్షం, రఫియా ఉపాధ్యాయులు గెలుపొందిన విద్యార్థులను అభినందించారు.

# ఎస్సీ వర్గీకరణ సమస్యలపై నల్లగొండ కలెక్టరేట్ ఆఫీస్ లో కమిషనర్ కిదగ్గుపాటి బాబురావు గాజుల పున్నమ్మ కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది

హుజూర్ నగర్ డిసెంబర్ 11 నిజం చెపుతాం 1 వ తేదీ ఆగస్టు 2024 నాడు సుప్రీంకోర్టు ఇచ్చిన ఎస్ సి వర్గీకరణ తీర్పు పై మీకు తెలియచేయుట యేమన గా !1) ఎస్ సి వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు రాజ్యాంగం లోని అధికరణ 341 ప్రకారం రాజ్యాంగ విరుద్ధము. కావున ఈ తీర్పును వ్యతిరేకిస్తున్నాము .2)రాజ్యాంగము లో షెడ్యూల్డ్ కులాల కు కల్పించిన 15% రిజర్వేషన్లు పూర్తి గా కుల వివక్షత ఆధారంగా దేశ వ్యాప్తంగా ఉన్న (1267 )కులాల ను ఒక షెడ్యూల్డ్ కులాల జాబితా ను తయారు చేసి సమాజంలో ఉన్న ఇతర ఉన్నత వర్గాలకు సమానంగా అభివృద్ధి చెందడం కోసం ఈ రిజర్వేషన్ల ను డా. బాబాసాహెబ్ బి ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ లో కల్పించారు. ఈ రిజర్వేషన్లు కుల వివక్షత ఆధారంగా చేసుకుని మాత్రమే ప్రవేశపెట్టిన రిజర్వేషన్లుఅంతేగాని ,ఆర్థిక పరమైన రిజర్వేషన్లు కావు .కావున ఎస్సీ వర్గీకరణ ను వ్యతిరేకిస్తూన్నాము .3)రాజ్యాంగం అమలు 26 నవంబర్ 1950 నుంచి ఇప్పటివరకు 75 సంవత్సరాలు అయినప్పటికీ ఎస్ సి ల కు కల్పించిన 15%రిజర్వేషన్లు పూర్తి గా అమలు చేయడంలో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయి. ఈ రిజర్వేషన్ల ను ఇప్పటి వరకూ పొందని వారికి ప్రభుత్వాలు రాజ్యాంగం ప్రకారం వారికి అదనంగా రిజర్వేషన్లు కల్పించి మరియు అత్యవసర చర్యల క్రింద విద్యా ,వైద్య ఆరోగ్య, ఉపాధి మరియు ఆర్థికంగా మరియు ప్రత్యక శిక్షణ తదితర వసతులను కల్పించి ఇతరుల తో పోటీ పడి సమానంగా ఎదుగుదల కు కృషి చేయాలని



కోరుతున్నాము. ఇలాంటి అభివృద్ధి చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వాలు విఫలంచెంది ఇప్పుడు ఉన్న ఎస్సీరిజర్వేషన్ల లను వర్గీకరణ చేయుట రాజ్యాంగ విరుద్ధం.కావున ఎస్సీ వర్గీకరణ ను వ్యతిరేకిస్తున్నాము .4) ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగం లోని 341 ఆర్టికల్ ప్రకారం గా దేశంలో ని అన్ని రాష్ట్రాల నుంచి ఎస్సీవర్గీకరణ పై అభిప్రాయం సేకరించి 2/3 మెజారిటీ తొ పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదం పొందిన తరువాత మాత్రమే ఎస్సీవర్గీకరణ చేయాలి కానీ ఈ విధంగా రాష్ట్రాలకు అనుమతి ఇవ్వడం చట్టం ప్రకారం న్యాయ బద్ధమైనది కాదు .అందువలన ఎస్సీ వర్గీకరణ ను వ్యతిరేకిస్తున్నాము. 5) రాజ్యాంగము ప్రకారం జనాభా ప్రాతిపదికన ఎస్సీ ల కు కల్పించిన 15%రిజర్వేషన్ల ను ఇపుడు పెరిగిన %ాజ% జనాభా ప్రకారం 25% నికి పెంచకుండా ప్రస్తుతం ఎస్సీ లకు ఉన్న 15% రిజర్వేషన్ల ను వర్గీకరణ చేయుట అన్యాయం. కావున వర్గీకరణ ను వ్యతిరేకి వ్యతిరేకిస్తున్నాము. 6)తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు నుంచి అనగా 2జూన్ 2014 ఇప్పటి వరకు ప్రభుత్వం నుండి పథకాల వారిగా లబ్ది పొందిన (59) షెడ్యూల్డ్ కులాల వారిగా వివరాల పై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలి. 7)తెలంగాణ రాష్ట్రం లోని ప్రతి షెడ్యూల్డ్ కులాల అభ్యర్థి వారి అభిప్రాయాలను కమిషన్ తెలియచేయుట కు కనీసం కాల పరిమితిని ( 6 )నెలలు పెంచాలని విజ్ఞప్తి చేయుచున్నాము. 8) ఈ వర్గీకరణ కమిషన్ ను ప్రభుత్వం అపాయింట్ చేసినట్లు ప్రతి గ్రామం లో ఉన్న షెడ్యూల్డ్ కులాల వారికి తెలియచేయుట కు విస్తృత స్థాయిలో ప్రచారం చేసి అందరి నుంచి సూచనలు మరియు అభిప్రాయాలను సేకరించాలని కోరుతున్నాము నియోజకవర్గం ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కన్వీనర్ మాల మహానాడు అధ్యక్షులు , మరియు మాల మహానాడు జాతీయ అధ్యక్షురాలు గాజుల పున్నమ్మ పాల్గొన్నారు

# గ్యాస్ సిలిండర్ పేలి మూడు ఇళ్లు దగ్ధం



పెన్ పహాడ్ డిసెంబర్ 11 నిజం చెబుతాం గ్యాస్ సిలిండర్ పేలి మూడు ఇళ్లు దగ్ధమైన సంఘటన మండల పరిధిలోని దోసపహాడ్ గ్రామ ఆవాసం జంగాల కాలనీలో బుధవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు జంగాల కాలనీకి చెందిన మహిళ రోజులాగే యధావిధిగా వంట చేసేందుకు గ్యాస్ స్టవ్ వెలిగించగా ఒక్కసారిగా గ్యాస్ సిలిండర్ పేలి మంటలు చెలరేగాయి. వెంటనే మహిళ తన కుటుంబ సభ్యులు బయటికి పరుగులు తీశారు. గ్యాస్ సిలిండర్ పేలడంతో మూడు గుడిసెలు కాలిపోయాయి. దానితో పాటు ఆరుగురికి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో అగ్ని మాపక సిబ్బంది సమాచారం అందించగా మంటలను అదుపు చేశారు. గాయాలైన వారిలో పర్వతం సైదమ్మ, మంగమ్మ, వెంకన్న, పర్వతం భిక్షం, శ్రీను, కడమంచి నాగయ్య, పర్వతం సతీష్, ఎలమంచమ్మలు ఉన్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుడు కృష్ణ ప్రసాద్ గౌడ్ కు ఘన వీడ్కోలు

సిరిసిల్ల 11,(నిజం చెపుతాం) గత 6 సంవత్సరాలుగా మండల పరిషత్ ఉన్నత పాఠశాల రాజీవ్ నగర్ లో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడిగా సేవలందించిన బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్ ను రాజీవ్ నగర్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు బుధవారం రోజున ఘనంగా సన్మానించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మామిడాల భూపతి మాట్లాడుతూ.బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్ 2017 సంవత్సరం నుండి జూన్ 2024 వరకు ఆరు సంవత్సరాల పాటు రాజీవ్ నగర్ ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడిగా సేవలందించారన్నారు.కృష్ణ ప్రసాద్ గౌడ్ రాజీవ్ నగర్ పాఠశాలలో పనిచేస్తున్న కాలంలోనే అప్పర్ ప్రైమరీ స్కూల్ గా ఉన్న పాఠశాల, ఉన్నత పాఠశాల గా అప్గ్రేడ్ చేయబడి, రెండు పదవ తరగతి బ్యాచ్ లు ఉన్నతమైన గ్రేడ్లతో ఉత్తీర్ణత సాధించడం జరిగిందన్నారు. ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు మాట్లాడుతూ...కృష్ణ ప్రసాద్ గౌడ్ కేవలం సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడిగానే కాక విద్యార్థుల సమగ్రాభివృద్ధి కొరకు, పాఠశాల అభివృద్ధికి విశేష సేవలు అందించారని అన్నారు. బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ... రాజీవ్ నగర్ పాఠశాలకు, విద్యార్థిని విద్యార్థులకు తనకు అవినాభావ సంబంధం ఉందన్నారు. ఆరు సంవత్సరాలుగా తల్లిదండ్రులు,




ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు తనకు చక్కని సహకారం అందించారన్నారు. బదిలీపై వెళుతున్న తనకు రాజీవ్ నగర్ పాఠశాలను వదిలి వెళ్ళడం ఎంతో బాధ కలిగించిందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మామిడాల భూపతి, వెంకటేశం, టిఆర్టిఎఫ్




మండల అధ్యక్షుడు పోతుగంటి రమేష్, రాచర్ల వెంకన్న, పెద్దింటి అశోక్ కుమార్, జక్కని నవీన్, శివకుమార్, , కళాసాగర్, కరుణలత, లావణ్య, భాగ్యలక్ష్మి, భ్రమరాంబిక, సుప్రియ, శృతి, నాగభూషణం, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



సిరిసిల్ల 11,(నిజం చెపుతాం) సిరిసిల్ల పట్టణంలోని కుసుమ రామయ్య ఉన్నత పాఠశాలలో ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు పిట్టల దేవరాజు మరియు ప్రధాన కార్యదర్శి ఎం. పి ఆర్ అజయకుమార్ పాల్గొన్నారు .అధ్యక్షులుగా రోమాల లచ్చయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ గా గొక యాదగిరి, ఉపాద్యాక్షులుగా బంటు బాలకిషన్, సుల్తాన్ ఎల్లయ్య, మహిళా ఉపాధ్యాక్షురాలుగా బాణాల శారద, పిట్టల పూర్ణిమ,కార్యదర్శులుగా కొమ్మెట నర్సయ్య, క్యారం సుధీర్, జీవన జ్యోతి, కూతురు భాగ్యలక్ష్మి నిమియమించడం జరిగిందని జిల్లా అధ్యక్షుడు పిట్టల దేవరాజు, ప్రధాన కార్యదర్శి అజయకుమార్ లు ఒక ప్రకటనలో తెలిపారు

# విద్యార్థులకు క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 11 (నిజం చెపుతాం)బుధవారం వనపర్తి మండల పరిధిలోని పెద్దగూడెం గ్రామంలోని ప్రభుత్వ జడ్పీ పాఠశాలలో సీఎం కప్ టోర్నీలో భాగంగా నిర్వహిస్తున్న మండల స్థాయి ఆటల పోటీలకు కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై, క్రీడలను ప్రారంభించారు. సీఎం కప్ టోర్నీలో భాగంగా గ్రామస్థాయిలో గెలిచి మండల స్థాయికి వచ్చిన విద్యార్థులను కలెక్టర్ అభినందించారు. క్రీడలను ప్రారంభించడానికి ముందు కలెక్టర్ విద్యార్థులతో కరచాలనం చేసి పలకరించారు. వాలీబాల్, ఖో ఖో ఆటలను కలెక్టర్ కాసేపు తిలకించారు.కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు మానసిక దృఢత్వాన్ని పొందడానికి, ఉల్లాసంగా ఉండడానికి క్రీడలు ఎంతో ఉపకరిస్తాయని చెప్పారు. సీఎం కప్ టోర్నమెంట్ లో భాగంగా వనపర్తి జిల్లా నుంచి రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థులు వెళ్లాలని సూచించారు. పోటీల్లో గెలుపోటములు సహజమని వాటిని అనుభవంగా తీసుకొని ఇంకా ముందుకు వెళ్లేందుకు ప్రయత్నించాలన్నారు.అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రారంభం కావాలి.జిల్లాలోని అన్ని గ్రామాల్లో



ఇందిరమ్మ ఇండ్ల యాప్ సర్వే ప్రారంభం కావాలని కలెక్టర్ ఆదేశించారు. పెద్ద గూడెం, కదుకుంట్ల గ్రామాల్లో సర్వే జరుగుతున్న తీరును కలెక్టర్ పరిశీలించారు. సర్వేలో వివరాలను పొరపాట్లు లేకుండా నమోదు చేయాలని సూచించారు. యాప్ లో సాంకేతిక సమస్యలు ఏవైనా ఉంటే వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేయాలని సర్వేయర్లకు సూచించారు.జిల్లా యువజన క్రీడల అధికారి సుధీర్ రెడ్డి, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, తాసిల్దార్ రమేష్ రెడ్డి,ఎంపీడీవో, పాఠశాల అధ్యాపకులు,సిబ్బంది, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# మీడియా ప్రతినిధుల పై దాడి జరగడం దురదృష్టకరం - డా. అరిఫుద్దీన్



కల్వకుర్తి ప్రతినిధి సిద్దిక్ డిసెంబర్ 11 ( నిజం చెపుతాం ):-ప్రజా స్వామ్యం లో నాల్గవ స్తంభం మీడియా పై దాడులను అరికట్టడం ప్రతి ఒక్కరి భాధ్యత మీడియా పై జరిగిన దాడి ప్రజాస్వామ్యం పై జరిగిన దాడే.మానవ హక్కుల దినోత్సవము రోజే మీడియా పై దాడి జరగడం దురదృష్టకరం ఇటీవల కాలంలో, క్షనీకావేశంలో ముందు, వెనక ఆలోచంచ కుండా వివిధ ప్రముఖ రంగాలకు చెందిన ప్రముఖులు, పెద్దలు అనేక సందర్భలలో మీడియా పై దాడులు చేయడం పరిపాటిగా మారిందని, ప్రజాస్వామ్య వ్యవస్థ లో ఇలాంటి ఘటనలు జరగడం వలన భవిష్యత్ తరాలకు తప్పుడు సంకేతాలు వెళుతున్నాయని, మీడియా పై దాడులు చేయకుండా కేంద్ర, రాష్ట్రాల ప్రభుత్వాలు చట్టాలు తీసుకురావాలని తెలిపారు.

# వనపర్తిలో ఐజేయు నిరసన..

## - ఐజేయు రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 11 (నిజం చెపుతాం)మీడియాపై మంచు మోహన్ బాబు చేసిన దాడి చేయడాన్ని ఖండిస్తూ బుధవారం ఐజేయు జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్రవ్యాప్త నిరసనలో పిలుపులో భాగంగా వనపర్తి జిల్లా కేంద్రం రాజీవ్ చౌరస్తాలో టిడబ్ల్యూజే ఐజేయు వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జర్నలిస్టులు నిరసన వ్యక్తం చేశారు.జర్నలిస్టుల ఐక్యతవర్ధిల్లాలని,జర్నలిస్టులపై దాడిని ఖండించాలని,దాడికి పాల్పడ్డ మోహన్ బాబు పై చట్టరీత్యా కఠినంగా చర్యలు తీసుకోవాలని నినాదాలు చేశారు.టి యు డబ్ల్యు రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధు గౌడ్ మాట్లాడుతూ సినిమా నటుడు పెద్ద రాయుడు మతిస్థిమితం కోల్పోయి జీరో రాయుడుగా తయారయ్యాడని ఆయన ఆరోపించారు, ఎన్నో సినిమా రంగాలలో దేవత రూపంలో నటనలు చేసిన మోహన్ బాబు అయ్యప్ప స్వామి భక్తుడు స్వామి ధరించిన టీవీ9 జర్నలిస్టుపై దాడిచేసి అత్యాయత్నానికి పాల్పడిన విషయం సినిమా రంగానికి తెలంగాణ సమాజానికి సిగ్గుచేటని ఆయన విమర్శించారు, బాబు మోహన్ మతిభ్రమించి మతిస్థిమితం కోల్పోయి టీవీ9 విలేకరితోపాటు టీవీ5, ఈటీవీ విలేకరులపై దాడులు చేసి పత్రికా స్వేచ్చను భంగం కలిగించిన మోహన్ బాబు పైన కఠినమైన చట్టాల కింద అత్యా నేరం కింద కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు, పెద్దరాయుడుగా సినిమా రంగంలో పేరు పొందిన మోహన్ బాబు జీరో రాయుడు గా మారాడని ఆయన ఎద్దేవా చేశారు, ప్రతినిత్యం ప్రతిక్షణం అణువు అణువునా ఎలాంటి జీతభత్యాలు లేకపోయినా జర్నలిస్టులు ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవడంలో కీలకపాత్ర పోషిస్తున్నారని అలాంటి జర్నలిస్టుల పట్ల ఈ మధ్యకాలంలో జరుగుతున్న దాడులను జర్నలిస్టులోకం సహించే ప్రసక్తి లేదని హెచ్చరించారు, అంతేకాక జర్నలిస్టుపై దాడి చేసినా మోహన్ బాబు తమ తప్పును కప్పిపుచ్చుకోవడానికి ఆసుపత్రిలో చేరి కపట నాటకం ఆడుతున్నాడని మధు గౌడ్ ఆరోపించారు,మీడియాపై మోహన్ బాబు దాడిని ఖండిస్తూ రాష్ట్రవ్యాప్తంగా నేడు పిడబ్ల్యూజే ఐజే ఆధ్వర్యంలోనిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు, మోహన్ బాబు మీడియా పట్ల దురుసుగా ప్రవర్తించడం,అత్యాయత్నం చేయడంగా తాము భావిస్తున్నామన్నారు.చట్టపరంగా మోహన్ బాబు పై చర్యలు తీసుకున్నారని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తమ యూనియన్ తరపున విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. అనంతరం ఐజేయు మాజీ నేషనల్ కౌన్సిల్ మెంబర్ బాలస్వామి మల్యాల మాట్లాడుతూ యాక్షన్ కింగ్ మోహన్ బాబు నటనలు జర్నలిస్టుల వద్ద సాగవనిఅన్నారు.జర్నలిస్టుల పట్ల దురుసుగా ప్రవర్తించినమోహన్ బాబు పై చర్యలు తీసుకుని ఇంతవరకు జర్నలిస్టులోకం



వదిలిపెట్టదన్నారు.ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యుజే ఐజేయూ జిల్లా కార్యదర్శి డి.మాధవరావు,స్టాఫ్ రిపోర్టర్లు రాజు, లక్ష్మణ్, విజయ్, సీనియర్ జర్నలిస్టు కె రవిశంకర్ గౌడ్ ల తపాటువహీద్,ఆంజనేయులు,అరుణ్ కుమార్, శ్రీనివాసులు, మన్యం తదితర జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వివాహ వేడుకలో పాల్గొన్న రావుల



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 11 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ సబిరెడ్డి యుగంధర్ రెడ్డి మేనకోడలు వివాహ వేడుక కొత్తకోట లోని ఆనంద్ కన్వెన్షన్ లో జరిగింది. వివాహ వేడుక లో మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పాల్గొని వధూవరులను ఆశీర్వదించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలపడం జరిగింది.మాజీ పార్లమెంట్ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి పాల్గొని వధూవరులను ఆశీర్వదించి కుటుంబ సభ్యులకు శు భాకాంక్షలు తెలపడం జరిగింది. వేడుకలో షేక్ జహంగీర్,వనపర్తి జిల్లా బీ ఆర్ ఎస్ నాయకులు.మాజీ వక్ఫ్ఆస్తుల రక్షణ మరియు కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు, బీ ఆర్ ఎస్ నాయకులు. కిషోర్ కుమార్ రెడ్డి,అమరేందర్, ముధసిర్,తోట శీను తదితరులు పాల్గొన్నారు.

# వర్గీకరణ సాధన కోసం మాదిగల పోరాటం

## - గంధం గట్టయ్య మాదిగ

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 11 (నిజం చెపుతాం)వనపర్తి మండలం చందాపూర్ గ్రామంలో మాదిగల తో సమావేశం ఏర్పాటు ముఖ్య అతిథిగా గంధం గట్టయ్య మాదిగ మాట్లాడుతూ..ఎస్సీ వర్గీకరణ సాధన కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పై మరో పోరాటానికి మాదిగలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.మాదిగలు గ్రామస్థాయిలో నూతన నిర్మాణం చేపట్టాలి పల్లెలను దండోరా ఉద్యమ కేంద్రాలుగా తీర్చిదిద్దాలన్నారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాట్లాడుతున్న గడ్డం వివేక్ వెంకటస్వామి నీవు ప్రాతినిధ్యం వహిస్తున్న చెన్నూరు గడ్డమీద నిన్ను రాజకీయంగా బొంద పెడతామని హెచ్చరించారు.వివేక్ వెంకటస్వామి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాలల సవతి తల్లి ప్రేమకు లొంగిపోవద్దు సుప్రీంకోర్టు నిర్ణయాన్ని ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తానని అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని ఎస్సి వర్గీకరణను దేశంలో మేమే ముందు అమలు చేస్తమంటూ మాట తప్పి అమలు చేయకుండా మాదిగలకు తీరని అన్యాయం చేస్తూ మాదిగలను మోసం చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ కమిటీలు, కమిషన్ల కట్టుకథలు ఆపి ఎస్సీ వర్గీకరణను రాష్ట్రంలో తక్షణమే అమలు చేయాలన్నారు కాంగ్రెస్ అంటేనే కాలయాపన అన్నట్టు మాలల ఒత్తిడికి తలొగ్గి ముఖ్యమంత్రి, తీపి మాటలతో మాదిగలను మభ్యపెడుతూ ఉద్యోగాల నియామకాలు చేపడుతూ మాదిగ జాతికి ద్రోహం చేస్తున్నారని, ద్రోహం చేస్తున్న వాళ్లకు తగిన గుణపాఠం చెప్పేందుకు మాదిగలు మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. రేవంత్ రెడ్డినీ నమ్మితే ఎంత ద్రోహం చేస్తాడో మొన్నటికి మొన్న టీచర్ ఉద్యోగాల నియామకాలతో రుజువైందని, ఇప్పుడు ఉన్న ఉద్యోగాలను కూడా రాకుండా కుట్రలు చేస్తున్నా, ప్రభుత్వంపై మాదిగలు మౌనం వీడి భవిష్యత్తు తరాల బ్రతుకు కోసం యుద్ధం చెయ్యాల్సిందేనని అందుకు సైన్యాన్ని సమరానికి




సమాయత్తం చేసేందుకు సంస్థ గతంగా నిర్మాణలతో ఉద్యమాన్ని బలోపేతం చేయాలని పిలుపులో భాగంగా గ్రామ గ్రామాన నూతన యువతరంతో కమిటీల నియామకం చేస్తున్నామన్నారు కోటి మంది మాదిగలతో మాదిగ ధర్మ యుద్ధ యుద్ధానికి సిద్ధం కావాలని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మాదిగ ఏకం చేసి పోరాడతామని గంధం గట్టయ్య మాదిగ గారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. చందాపూర్ గ్రామ ఎమ్మార్పీఎస్ కమిటి ఏర్పాటు చేయడం జరిగింది. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులుగా గౌరవ సలహా దారులుగా చింతకుంట దండోరా మద్దిలేటి మాదిగ చందాపూర్ రాములు మాదిగ చింత కుంట శాంతయ్య మాదిగని మరియు అధ్యక్షులు చింతకుంట కురుమయ్య మాదిగ ఉపాధ్యక్షులు చింతకుంట నాగేంద్రం మాదిగ ప్రధాన కార్యదర్శి చింత కుంట హేమంత్ మాదిగ కోశాధికారి చింతకుంట చిన్న కూరుమయ్య మాదిగ కార్యదర్శులు చింతకుంట భరత్ మాదిగ చింతకుంట రాములు మాదిగ దూడ రమేష్ మాదిగ సభ్యులుగా చింతకుంట భరత్ రాములు మాదిగ ఎల్లపగా శ్రీకాంత్ మాదిగ గార్లను ఏకగ్రీవంగా ఎన్నుకోవటం జరిగింది భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణలో పూర్తి స్థాయిలో పాల్గొని జాతి ఐక్యత కోసం మాదిగల హక్కుల సాధన పరిరక్షణ కోసం ముందుండి పోరాడతామని తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో తగవుల వెంకటస్వామి మాదిగ మాదిగ ఉద్యోగుల సమాఖ్య రాష్ట్ర సీనియర్ నాయకులు పరుషరాము మాదిగ మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు మల్లయిపల్లి కొండల్ మాదిగ గ్రామ మాదిగ పెద్దలు, మహిళలు విద్యార్థులు వృద్ధులు మాదిగ కుల పెద్దలు తదితరులు పెద్దయెత్తున పాల్గొన్నారు

# నీటిపారుదల శాఖ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే మేఘా రెడ్డి



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 11 (నిజం చెపుతాం) రాష్ట్ర రాజధాని హైదరాబాద్ జల సౌదాలో బుధవారం రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మాత్యులు ఉత్తంకుమార్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు మేఘా రెడ్డి వనపర్తి నియోజకవర్గ పరిధిలోని నీటిపారుదల శాఖ తరఫున చేపట్టే పలు కెనాల్ల మరమ్మత్తులు, నిర్మాణాలు,యాసంగి సీజన్ కు సాగునీటి విడుదల ప్రక్రియ పై మంత్రితో చర్చించారు.బుద్ధారం చెరువు రిజర్వాయర్, ఖిల్లా గణపురం గణపసముద్రం రిజర్వాయర్, పలు కెనాల నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం లాంటి విషయాలపై ఎమ్మెల్యే సుదీర్ఘంగా చర్చించారు.అందుకు సానుకూలంగా స్పందించిన మంత్రివర్యులు త్వరలోనే సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపడతామని పేర్కొన్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.ఈ ప్రత్యేక సమావేశంలో జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు,ఉమ్మడి పాలమూరు జిల్లా నియోజకవర్గాల శాసనసభ్యులు నీటి పారుదల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

## - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 11 (నిజం చెపుతాం)బుధవారం వనపర్తి మండల పరిధిలోని పెద్దగూడెం గ్రామంలోని ప్రభుత్వ జడ్పీ పాఠశాలలో సీఎం కప్ టోర్నీలో భాగంగా నిర్వహిస్తున్న మండల స్థాయి ఆటల పోటీలకు కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై, క్రీడలను ప్రారంభించారు. సీఎం కప్ టోర్నీలో భాగంగా గ్రామస్థాయిలో గెలిచి మండల స్థాయికి వచ్చిన విద్యార్థులను కలెక్టర్ అభినందించారు. క్రీడలను ప్రారంభించడానికి ముందు కలెక్టర్ విద్యార్థులతో కరచాలనం చేసి పలకరించారు. వాలీబాల్, ఖో ఖో ఆటలను కలెక్టర్ కాసేపు తిలకించారు.కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు మానసిక దృఢత్వాన్ని పొందడానికి, ఉల్లాసంగా ఉండడానికి క్రీడలు ఎంతో ఉపకరిస్తాయని చెప్పారు. సీఎం కప్ టోర్నమెంట్ లో భాగంగా వనపర్తి జిల్లా నుంచి రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థులు వెళ్లాలని సూచించారు. పోటీల్లో గెలుపోటములు సహజమని వాటిని అనుభవంగా తీసుకొని ఇంకా ముందుకు వెళ్లేందుకు ప్రయత్నించాలన్నారు.అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రారంభం కావాలి.జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల యాప్ సర్వే ప్రారంభం కావాలని కలెక్టర్ ఆదేశించారు. పెద్ద గూడెం, కడుకుంట్ల గ్రామాల్లో సర్వే జరుగుతున్న తీరును కలెక్టర్ పరిశీలించారు. సర్వేలో వివరాలను పొరపాట్లు లేకుండా నమోదు చేయాలని సూచించారు. యాప్ లో సాంకేతిక సమస్యలు ఏవైనా ఉంటే వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేయాలని సర్వేయర్లకు సూచించారు.జిల్లా యువజన క్రీడల అధికారి సుధీర్ రెడ్డి, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, తాసిల్దార్ రమేష్ రెడ్డి,ఎంపీడీవో, పాఠశాల అధ్యాపకులు,సిబ్బంది, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.



# ప్రభుత్వ విద్యార్థులకు నాణ్యమైన భోజనం వడ్డించాలి



## - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 11 (నిజం చెపుతాం) బుధవారం కలెక్టర్ వనపర్తి మండల పరిధిలోని పెద్దగూడెం శివారులో ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే వ్యవసాయ మహిళా డిగ్రీ కళాశాల, జిల్లా కేంద్రంలోని మైనార్టీ బాలికల జూనియర్ కాలేజ్ లను ఆకస్మికంగా సందర్శించారు. వ్యవసాయ కళాశాల, మైనారిటీ కళాశాలలో వంట సామాగ్రిని భద్రపరిచిన గదులను తనిఖీ చేసిన కలెక్టర్ రిజిస్టర్లను పరిశీలించారు.స్టాక్ వచ్చినప్పుడు రిజిస్టర్ లో ఎంట్రీ చేయాలని చెప్పారు. విద్యార్థుల సమక్షంలోనే స్టాక్ ను దించుకోవాలని సూచించారు. వంట సామాగ్రి కి సంబంధించిన వస్తువులు ఎక్స్పైరి డేట్ తప్పనిసరిగా చెక్ చేయాలని చెప్పారు.కలెక్టర్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం ముందుగా సూపర్ వైజర్లు తిన్న తర్వాతే విద్యార్థులకు వడ్డించాలని సూచించారు. ఒకవేళ ఆహారం రుచికరంగా లేకపోతే తిరిగి మళ్ళీ వండి విద్యార్థులకు వడ్డించాలని చెప్పారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. ఆర్డీవో సుబ్రహ్మణ్యం, తాసిల్దార్ రమేష్ రెడ్డి, ఇతర అధికారులు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# గ్రూప్ 2 పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

## - అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 11 (నిజం చెపుతాం)గ్రూప్ 2 పరీక్షల నిర్వహణ పై బుధవారం ఉదయం ఐ.డి.ఒ.సి సమావేశ మందిరంలో చీఫ్ సూపరింటెండెంట్ లు, డిపార్ట్మెంట్ ఆఫీసర్లు, జాయింట్ రూట్ ఆఫీసర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్ లకు పవార్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా అదనపు కలక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రూప్ 2 పరీక్షలను టి.జి.పి.ఎస్.సి నిబంధనలు తూ చ తప్పకుండా పాటిస్తూ నిర్వహించాల్సి ఉంటుందని ఆదేశించారు. వనపర్తి జిల్లాలో 8569 మంది అభ్యర్థులు గ్రూప్ 2 పరీక్షలు రాయనున్నారని, అందుకోసం జిల్లాలో 31 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఉదయం 10 గంటల నుండి 12-30 వరకు మొదటి శేషన్, మద్యాహ్నం 3 నుండి 5.30 వరకు నిర్వహించే రెండవ శేషన్ పరీక్షలు రెండు రోజుల పాటు నిర్వించడం జరుగుతుందన్నారు. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు చీఫ్ సూపరింటెండెంట్ లు, డిపార్ట్మెంట్ ఆఫీసర్లు, సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. జాయింట్ రూట్ ఆఫీసర్లు ఉదయం 5 గంటలకు స్ట్రాంగ్ రూమ్ వద్ద రిపోర్టు చేయాలని సూచించారు. ఉదయం పరీక్షకు 9.30 కు గేట్లు క్లోజ్ చేయాలని, మధ్యాహ్నం పరీక్షలకు మధ్యాహ్నం 2.30 గంటలకు పరీక్ష కేంద్రం గేట్లు క్లోజ్ చేయాల్సి ఉంటుందన్నారు. సి.సి. టి.వి ఏర్పాట్లు, అభ్యర్థులకు పకడ్బందీగా చెక్ చేయడం, వారికి కనీస సౌకర్యాలు కల్పించడం వంటివి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.పరీక్షల నిర్వహణ విధానం, సిబ్బంది బాధ్యతల పై రీజినల్ కో ఆర్డినేటర్ రామ్ నరేష్ యాదవ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ ఇచ్చారు. జడ్పి సీఈఓ యాదయ్య, తహసిల్దార్ కిషన్ నాయక్, చీఫ్ సూపరింటెండెంట్



లు, డిపార్ట్మెంట్ ఆఫీసర్లు, జాయింట్ రూట్ ఆఫీసర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్ లు తదితరులు శిక్షణలో పాల్గొన్నారు.

# 14న జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి

రామగుండం డిసెంబర్ 11. (నిజం చెపుతా%శీ%).లోక్ అదాలత్ ద్వారా ఇరువర్గాల కక్షీదారులు అంగీకారయోగ్యమైన సత్వర పరిష్కారం పొందవచ్చు. రాజీమార్గమే రాజామార్గం:పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐ పి ఎ స్ . రా జీ వ మా ర్గ ం రా జ వ మా ర్గ వ ు ని , క క్ష ల ు , కార్పణ్యాలతో ఏమీ సాధించలేమని, రాజీపడితే ఇద్దరూ గెలిచినట్లేనని,లోక్ అదాలత్ ద్వారా..ఇరు వర్గాల కక్షీదారులు అంగీకారం తో సత్వర పరిష్కారం పొందవచ్చు అని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్,ఐజి అన్నారు.ఈ




మేరకు పత్రికా ప్రకటనను విడుదల చేశారు.ఈ నెల 14వ తేదీన జరుగనున్న జాతీయ లోక్ అదాలత్ ను కక్షి దారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని తెలిపారు.రాజీపడదగిన కేసులలో క్రిమినల్ కంపౌండ బుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన నిర్వాహణ కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ,టెలిఫోన్ రికవరీ కేసులు,విద్యుత్ చౌర్యం,చెక్ బౌన్స్ కేసులో,వాహన ప్రమాద పరిహార కేసులు,చిట్ ఫండ్ కేసులు,ఇతర రాజీ పడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని సూచించారు.రాజీ మార్గం రాజ మార్గ మని చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ.. సమయాన్ని,డబ్బులను వృథా చేసుకోవద్దని సూచించారు.జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.పోలీస్ అధికారులు,కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్లు,పోలీస్ సిబ్బంది రాజీపడ్డ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించాలని సూచించారు.లోక్ అదాలత్ ద్వారా.. బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందని, పోలీస్ కమిషనర్ తెలిపారు.

# నిర్దిష్ట ప్రణాళికతో వ్యాధులను గుర్తించాలి...

## - జిల్లా వైద్యాధికారి గోపాలరావు.

ఏటూరునాగారం ములుగు డిసెంబర్ 11 నిజం చెబుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ములుగు ప్రధాన ఆస్పత్రి మీటింగ్ హాల్లో వైద్య ఆరోగ్యశాఖ, నాకో అండ్ టీజి సాక్స్ మరియు మారి సంస్థ సంయుక్తంగా జరుగుతున్న ఎయిడ్స్ కంట్రోల్ ప్రోగ్రాం ,కమ్యూనిటీ అడ్వైజరి బోర్డు (దిశ) మీటింగ్ , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. గోపాలరావు ,జిల్లా ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్. జగదీశ్వర్, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్.




పవన్ కుమార్, డాక్టర్. శ్రీకాంత్ డాక్టర్ .రణధీర్, ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ జ్యోతి, డెమో సంపత్, మ్యారి ఎన్జీవో ప్రోగ్రాం మేనేజర్ సదానందం పాల్గొన్నారు. నిర్దిష్టమైన ప్రణాళికతో హెచ్ఐవి మరియు ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులను గుర్తించి, చికిత్సను అందిస్తూ ఎయిడ్స్ వ్యాధిని 2030 సంవత్సరము లోపు అంతమొందించాలని, వ్యాధి వ్యాప్తిని అరికట్టాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ .గోపాలరావు తెలిపారు. జిల్లాలో హై రిస్క్ ప్రాంతాల వారీగా టీములు ఏర్పడి, సర్వేలను నిర్వహించి, కొత్త హెచ్. ఐ. వి ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులను గుర్తించి, వారికి వ్యాధి లక్షణాలను మరియు చికిత్స గురించి అవగాహన కార్యక్రమాల ద్వారా చైతన్యం కావించాలని డి. ఎం. మెన్. హెచ్ .ఓ డాక్టర్. గోపాల్ రావు తెలిపారు.జిల్లా ప్రధాన ఆస్పత్రి సూపర్డెంట్ డాక్టర్ .జగదీశ్వర్ మాట్లాడుతూ, మనుషుల పట్ల వివక్షత చూపరాదని, ప్రతి మనిషి సమాజంలో బ్రతికే హక్కు ఉంటుందని, అటువైపుగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. సమాజంలో ప్రతి వ్యక్తి గౌరవప్రదంగా బ్రతకాలని, వేరే ఇంకొకరి మీద ఆధారపడకూడదని తన కాళ్ళపై తాను బ్రతికి ఇతరులకు ఆదర్శవంతులుగా ఉండాలని ట్రాన్స్ జెండర్లకు మరియు సెక్స్ వర్కర్లకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి డెమో సంపత్, ఎయిడ్స్ కంట్రోల్ క్లస్టర్ మేనేజర్ జ్యోతి ,మారి నాన్ గవర్నమెంట్ ఆర్గనైజేషన్ ప్రోగ్రాం మేనేజర్ సదానందం, ట్రాన్స్ జెండర్స్, ఫిమేల్ సెక్స్ వర్కర్స్, లింక్ వర్కర్స్ మొదలగువారు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంత క్రీడలను ప్రోత్సహించాలి

## -వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతిరెడ్డి

తొర్రూరు డిసెంబర్ 11 ( నిజం చెప్పుతాం)గ్రామీణ ప్రాంత క్రీడలను ప్రోత్సహించాలని తోరూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి అన్నారు. మండలంలోని హరిపిరాల గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి క్రికెట్ క్రీడలను పరిశీలించారు. అనంతరం బుధవారం నిర్వహించిన



క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తుందన్నారు.గ్రామీణ ప్రాంతాలలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి క్రికెట్ క్రీడోత్సవాలు నిర్వహించడం అభినందనీయమన్నారు.క్రీడలతో స్నేహభావం పెంపొందిస్తాయన్నారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ అలవడుతుందని,ప్రతి ఒక్కరూ క్రీడల్లో రాణించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్,మాజీ వైస్ ఎంపీపీ ఇట్టే శ్యాంసుందర్ రెడ్డి,గ్రామ అధ్యక్షుడు తోట అశోక్, కాంగ్రెస్ నాయకులు వెన్నెం సోమిరెడ్డి,కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రావుల కిషన్ రెడ్డి, బైరుపాక వెంకన్న, యువజన నాయకులు పరుశు రాములు,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ సోమశేఖర్ కు 'భారత సేవారత్న' పురస్కారం

తొర్రూరు డిసెంబర్ 11(నిజం చెప్పుతాం) వైద్యరంగంలో చేసిన విశేష సేవలకు గాను తొర్రూరు వాసి, ప్రముఖ వైద్యుడు డాక్టర్ జిలుకర సోమ శేఖర్ కు అరుదైన గౌరవం దక్కింది.సోమశేఖర్ వైద్యరంగంలో చేసిన విశేష కృషికి గుర్తింపుగా నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ ఫర్ సోషల్ జస్టిస్ సంస్థ 'భారత సేవా రత్న' పురస్కారాన్ని ప్రధానం చేసింది. తాజాగా హనుమకొండ లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ కమిషన్ చైర్మన్ జి. శ్రీనివాసరావు సోమశేఖర్ కు పురస్కారాన్ని అందజేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాల సంఖ్య పెంచడం,



కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి వైద్యం అందించడం, ఆరోగ్యశ్రీ చికిత్స లు, క్లిష్టమైన ఆపరేషన్లను విజయవంతం చేయడంలో సోమశేఖర్ కు మంచి పేరు ఉంది. పేద ప్రజలపై ఆయనకున్న ప్రేమ, సేవ చేయాలనే ప్రగాఢ వాంఛ, జీవనయానం ఎందరికో ఆదర్శప్రాయం.బడుగు జీవులు, చుట్టూ ఉన్న గ్రామీణ, పట్టణ ప్రాంత పేదలు వైద్యం కోసం డాక్టర్ సోమశేఖర్ నే ఆశ్రయిస్తుంటారు. సాధారణ జీవితం గడిపే ఈయనకు భార్య, కుమార్తె, ఇద్దరు కుమారులు ఉన్నారు.మురికివాడలో వైద్య సేవలు అందించినందుకు గాను గతంలో కేంద్ర ప్రభుత్వం నుంచి భారత జ్యోతి పురస్కారం, ప్రభుత్వం తరపున కలెక్టర్ల చేతుల మీదుగా పురస్కారాలు, పలు సంస్థల నుంచి అవార్డులు అందుకున్నారు. ప్రస్తుతం ఆయన హుజురాబాద్ ఏరియా ఆసుపత్రి వైద్యునిగా పనిచేస్తున్నారు.ఈ సందర్భంగా సోమశేఖర్ మాట్లాడుతూ... పేద కుటుంబం నుంచి కష్టపడి వైద్యునిగా ఎదిగానని, ఈ పురస్కారం తన బాధ్యతను పెంచిందని, పేదలకు వీలైనంత మేర వైద్య సేవలు అందిస్తూనే ఉంటానని తెలిపారు.

# మానవత్వాన్ని చాటుకున్న టౌన్ ఎస్ఐ విజయలక్ష్మి

భద్రాచలం డిసెంబర్ 11 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలంలోని అంబేద్కర్ సెంటర్లో ప్రధాన రహదారి లో ఒక దగ్గర భారీ గుంతలు ఏర్పడి ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారింది.చాలా రోజుల నుంచి గుంతలు ఏర్పడి ప్రయాణికులు వాహనాలు గుంతలలో పడి ఇబ్బందులు పడుతున్నారు.ఈ నేపథ్యంలో గుంతలను గమనించిన టౌన్ ఎస్ఐ విజయలక్ష్మి,



ఎలాగైనా గుంతలను పూడిపించాలని నిర్ణయించుకున్నారు.తమ సొంత ఖర్చులతో సిమెంట్, గ్రావెల్, ఇసుక, తెప్పించి బుధవారం గుంతలను పూడ్చిపించారు.వాహనదారుల ఇబ్బందులను గుర్తించి గుంతలను పూడిపించిన ఎస్సై మేడంకు స్థానికులు ధన్యవాదాలు తెలిపారు.

# ప్రజా సమస్యల అధ్యయనం కోసం ఇంటింటికి సిపిఎం

నరసింహుల పేట డిసెంబర్ 11(నిజం చెపుతాం) నర్సింహులపేట మండల కేంద్రంలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల అధ్యయనం కోసం ఇంటింటికి సిపిఎం కార్యక్రమం నిర్వహించారు అనంతరం ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు ఈనెల 15 వరకు మండలంలోని గ్రామాలలో పలు బృందాలుగా ఏర్పడి ప్రభుత్వం ఇచ్చిన హామీలు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఇంటింటి సర్వే చేస్తామన్నారు మండలంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రధానంగా వికలాంగులు వృద్ధులు వితంతులు పెన్షన్లు రాక ఇబ్బంది పడుతున్నారని నూతన రేషన్ కార్డులు ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం తప్ప మిగతావి ఏవి అమలు కాలేదని రైతుబంధు రైతు రుణమాఫీ దళితులకు అంబేద్కర్ అభయ హస్తం కింద 12 లక్షల రూపాయలు అన్ని నీటి మూటలుగానే మిగిలాయన్నారు ప్రభుత్వం వచ్చిన వంద రోజులు లోపే ఆర్ గ్యారంటీల అమలు అని అబద్ధాలు చెప్పి నేటికీ సంవత్సరం కావస్తున్న ఏ ఒక్క సంక్షేమ పథకం అమలు చేయడం లేదని ప్రజలు అసహన వ్యక్తం చేస్తున్నారని అన్నారు దశబ్ద కాలంగా పేరుకుపోయిన సమస్యలను తెలుసుకొని ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి వాటి సాధనకై కృషి చేయడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు యనమనగండ్ల సోమిరెడ్డి బానోతు సర్వన్ మందుల యాకూబ్ జయమ్మ కౌసల్య శోభ సోమక్క వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు

# సినీనటుడు మోహన్ బాబును వెంటనే అరెస్టు చేయాలి

తొర్రూర్ డిసెంబర్ 11 (నిజం చెప్పుతాం) మహబూబాబాద్ జిల్లా తొర్రూర్, మండల కేంద్రం, లోని విశ్రాంతి భవనం, ముందు, తొర్రూరు డివిజన్ కేంద్రం నందు పనిచేస్తున్న ఎలక్ట్రానిక్ మరియు ప్రింట్ మీడియా, కు చెందిన పలు, జర్నలిస్ట్ సంఘాల కలం కార్మికులు, నిన్న హైదరాబాదులో, సినీ నటుడు మోహన్ బాబు, తన డబ్బు బలాన్ని, కండకవురాన్ని, ఉపయోగించి, విలేకరులపై, దౌర్జన్యానికి, పాల్పడిన, సంఘటనకు నిరసనగా, మహా, నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది,ఈ సందర్భంగా పలు జర్నలిస్ట్ సంఘాల అధ్యక్షులు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో, మీడియా, ప్రతినిధులపై, రోజురోజుకు, దాడులు విపరీతమైన క్రమంలో, ప్రభుత్వాలు నిద్రమత్తును, వీడి, దాడులకు కారకులైన, మోహన్ బాబు మంచు మనోజ్, ను, వారి గుండాలను, వెంటనే అరెస్టు చేసి, క్రిమినల్ కేసులు పెట్టాలని, పలువురు, జర్నలిస్టు సంఘాల నాయకులు డిమాండ్ చేయడం జరిగింది, ప్రజలకు ప్రభుత్వాలకు వారధి గా పని చేస్తున్న, జర్నలిస్టులను, అవమానపరచడం,



జర్నలిస్టులపై దాడి చేయడం బాధాకరం, ఈ విషయంపై, వెంటనే ప్రభుత్వం, విచారణ చేపట్టి, మోహన్ బాబు కుటుంబ సభ్యులను వెంటనే, అరెస్టు చేయాలని, లేకుంటే, రాష్ట్రవ్యాప్తంగా, పనిచేస్తున్న జర్నలిస్టుల, సంఘాలతో చర్చించి, రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపడుతామని, పలు, జర్నలిస్ట్ సంఘాల నాయకులు, ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# ఆర్థిక భారం తగ్గించేందుకే కళ్యాణ లక్ష్మి, షాది ముభారక్ పథకం

## - జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్.

ఏటూరునాగారం(ములుగు) డిసెంబర్11 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: నిరుపేదల ఆర్థిక భారం తగ్గించేందుకే రాష్ట్ర ప్రభుత్వం వివాహం చేసుకున్న నిరుపేద మహిళల కుటుంబాలకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాన్ని ప్రవేశపెట్టిందని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. అన్నారు.బుధవారం వెంకటాపూర్ మండలంలోనీ రైతు వేదికలో జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్., జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్ తో కలసి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను 59 మంది లబ్దిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద కుటుంబాలను ఆదుకోవాలనే ఉద్దేశంతో ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని ప్రభుత్వ అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఖజానాపై ఎనలేని ఆర్థిక భారం పడుతున్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 లకే వంట గ్యాస్ సిలిండర్, పేద కుటుంబాలకు



200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అమలు చేస్తున్నామని అన్నారు. మహిళ సంఘాలకు రుణాలు, ప్రభుత్వ అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జీ తహసిల్దార్ విజయ భాస్కర్, ఎం పి డి ఓ, ఎం పి ఓ, డిప్యూటి తహసిల్దార్, లబ్ధిదారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభోవంగా అలివేలు మంగ పద్మావతి కళ్యాణం





ఏటూరునాగారం డిసెంబర్11 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: ఏటూరునాగారం మండల కేంద్రము లోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో శ్రీసీతారామచంద్రస్వామి కల్యాణ మండపం లో శ్రీ వెంకటేశ్వర స్వామి అలివేలు మంగ పద్మావతి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. బుధవారం రోజు గీతా జయంతి సందర్భంగా రామాలయంలోని కళ్యాణ మండపంలో వెంకటేశ్వర స్వామి కళ్యాణాన్ని అర్చకులు ఎల్లాప్రగడ నాగేశ్వరరావు శర్మ ఎల్లాప్రగడ మణికంఠ శర్మ ఘనంగా నిర్వహించారు శాస్త్రవేత్తంగా కళ్యాణ కత్రును చేపట్టారు. వేలాది మంది భక్తులు కళ్యాణాన్ని తిలకించి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు అనంతరం మహా అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కళ్యాణ వేడుకలకు ఫంక్షన్ హాల్ గోడ నిర్మాణానికి విరాళాలను అందించిన దాతలకు కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు

# క్రీడలు మానసిక ఉల్లాసం

## - మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం సీఎం కప్ గేమ్స్

ఊర్కొండ న్యూస్ 11 (నిజం చెపుతాం)నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం. మండలంలోని ఊరుకొండ పేట. ఉరుకొండ. మాదారం. కస్తూరిబా స్కూల్. వెంకట బాల రామయ్య స్కూల్.విద్యార్థి విద్యార్థులు క్రీడలలో పాల్గొన్నారు ఊరుకొండ పేట జెడ్పిహెచ్ఎస్ పాఠశాల మైదానంలో మండల స్థాయి క్రీడలు ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా విద్యార్థులలో క్రీడా స్ఫూర్తి పెంపొందించడానికి ఈరోజు సీఎం మండల స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించిన మండల స్పెషల్ ఆఫీసర్ సంతోష్ రావు మండల ఎంపీడీవో కృష్ణయ్య. ఎమ్మార్వో రామకోటి.ఎంపీ ఓ లక్ష్మణ్ నాయక్.హెచ్ఎం ఇన్చార్జి ఎంఈఓ మురళీమోహన్. ఎంపీడీవో ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థి విద్యార్థులలో విద్యతోపాటు క్రీడా స్ఫూర్తి పెంచాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను నిర్వహిస్తుందని క్రీడాకారును కరచలనం చేసుకుని శు భాకాంక్షలు తెలిపారు . క్రీడలు శారీరక ఆరోగ్యంతో మానసిక వికాసానికి తోడ్పడతాయని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ స్థాయి పాఠశాలలలో పోటీపడగలుగుతున్నాయని.ప్రభుత్వ అనేక సంక్షేమలను మరికొద్ది రోజులలో ప్రవేశ పెట్టుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు.ఉపాధ్యాయురాలు. పీటీలు.గ్రామ పంచాయతీ సెక్రిటరీ. రెవిన్యూ. మండల పరిషత్. సిబ్బంది



. విద్యార్థి విద్యార్థులు. ఉరుకొండ పేట గ్రామ యువకులు. మండల నాయకులు. వహీదోద్దీన్. కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి మాసూమ్. ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు కైసర్. బీజేవైఎం నాయకులు అరవిందు. జహీర్. అబ్దుల్. ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు అశోక్. ఎండి అక్బర్ పాల్గొన్నారు

# ప్రజా ప్రభుత్వంలో క్రీడలకు పెద్దపీట

## -తొర్రూరు సీఎం కప్ క్రీడలు ప్రారంభం

తొర్రూరు డిసెంబర్ 11 (నిజం చెప్పుతాం)తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో క్రీడలకు సీఎం రేవంత్ రెడ్డి పెద్దపీట వేస్తున్నాడని తొర్రూరు మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య,తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి లు అన్నారు.బుధవారం డివిజన్ కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో తహసిల్దార్ శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్,తొర్రూరు



ఎస్సై ఉపేందర్ లతో కలిసి సీఎం కప్ క్రీడలను ప్రారంభించారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ క్రీడలను నిర్వహిస్తుందన్నారు. క్రీడలతోనే మానసిక ఉల్లాసం ఉత్సాహానికి ఎంతో ఉపయోగపడతాయన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తొర్రూరు ఎంఈఓ మహంకాళి బుచ్చయ్య,శాట్ అధ్యక్షుడు తీగల కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ,సీనియర్ క్రీడాకారుడు ఇట్టే శ్యాంసుందర్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ,ఎస్ జిఎఫ్ఐ తొర్రూరు జోన్ సెక్రెటరీ ప్రవీణ్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ వినయ్, పీఈటీలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జనగామలో వరంగల్ అర్బన్ కో అపరేటివ్ బ్యాంకు ప్రారబించిన

## -జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి

జనగామ జిల్లా డిసెంబర్ 11 (నిజం చెపుతం):జనగామ జిల్లా కేంద్రంలోని నెహ్రూ పార్క్ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన వరంగల్ అర్బన్ కో అపరేటివ్ బ్యాంకు ను బుధవారంచైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు తో కలిసి జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే



మాట్లాడుతూ కో అపరేటివ్ బ్యాంకు బ్యాంకింగ్ రంగంలో అగ్రాగ్రామీగా నిలువాలని కోరారు. అనంతరం బ్యాంకు సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు.

# నిరుపేద దళితులకు డబుల్ బెడ్ రూములు అందేనా...

భద్రాచలం డిసెంబర్ 11 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలంఏ.ఎం.సి.కాలనీ నందు దళిత ప్రజా సంఘం జిల్లా అధ్యక్షుడుఅల్లాడి జయరాజు, నేతృత్వంలో జరిగిన సమావేశంలో స్థానికంగా నిర్మించిన డబల్ బెడ్ రూములు పక్కదారి పడుతున్న విషయమై సమావేశం నిర్వహించడం జరిగింది. బుధవారంవారీ కష్టం చేసే వారికీ,



అర్హులైన వారికి, దళితులకు డబల్ బెడ్ రూంలు అందటంలేదని,గత టీఆర్ఎస్ గవర్నమెంట్ లో దళితులకి డబల్ బెడ్ రూముల పంపిణీలో అన్యాయంజరిగిందని.ఈప్రజాప్రభుత్వంలోనైనాఎదురుచూస్తున్నవారికి అందుతాయి అనుకున్న లోపే ఒక్కదారి పడుతున్నాయని.వారి కష్టం చేస్తూ నెలకి 4000,3000 అద్దెలు కట్టలేక అవస్థలు పడుతున్నారని,20 సంవత్సరాల నుంచి అద్దె ఇంట్లో ఉంటూ జీవిస్తున్న దళితులకి ఒక్క డబల్ బెడ్ రూమ్ కూడా అందలేదని అయినా ఆవేదన వ్యక్తం చేశారు.మరి ఇంకెప్పుడూ దళితులకి డబల్ బెడ్ రూములు వస్తాయో చెప్పాలని ఈ విధంగా ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో శాంతిరాజు,చీకటిదశమ్.బాబు,రాజు,బర్ల రామకృష్ణ,దాసరి సామేలు, కొంగ దిలీపు, నరేష్ కొంగ సాగర్ కనకయ్య యేసు వినయ్ బన్నీను బన్నీ వంశి రాకేష్.తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సేవలు భేష్

## - మెరుగైన వైద్య సేవలు మరియు నెలకి నూటికి పెరిగిన ప్రసవాల సంఖ్య,సంక్లిష్టమైన ఆపరేషన్లకు కేరాఫ్ అడ్రస్ గా పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి,

భద్రాచలం డిసెంబర్ 11 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి లో గతంతో పోలిస్తే వైద్య సేవలు మరింత మెరుగయ్యాయని ఇందుకు జాతీయస్థాయి.ఎన్.యు ఏ.ఎస్.సర్టిఫికేషన్ రావడమే ఉదాహరణ అని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పేర్కొన్నారు. ఆసుపత్రిలో సేవలు మెరుగు పడటానికి కృషిచేసిన డిసిహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు,మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాంప్రసాద్ మరియు



వైద్యసిబ్బందినిఆయన,అభినందించారుగత నెలలో ప్రసవాల సంఖ్య గణనీయంగా పెరిగి 100 వరకు చేరుకోవటం, ఖరీదైన సంక్లిష్టమైన మోకాళ్ళ కీళ్ల మార్పిడి శస్త్ర చికిత్స నిర్వహించటం,రొమ్ము క్యాన్సర్ తో బాధపడుతున్న 60 ఏళ్ల మహిళకు పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో శస్త్ర చికిత్స నిర్వహించడం పట్ల జిల్లా కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు. ఇందుకు విశేష కృషి చేసిన ప్రసూతి వైద్యురాలు డాక్టర్ సరళ, డాక్టర్ సోమరాజు దొర మరియు డాక్టర్ శైలేష్ కుమార్ లను ప్రత్యేకంగా అభినందించారు. ఇప్పటికే రూ.78 లక్షలు ఎమ్మెల్యే డిఎంఎఫ్టీ ఫండ్ తో ఆసుపత్రికి కావలసిన సామాగ్రిని కొనుగోలు చేయుటకు టెండర్లు పిలవగా,ఆసుపత్రిలో మహిళా శక్తి క్యాంటీన్,ఓపెన్ జిమ్ త్వరలో ఏర్పాటు కానున్నాయి. ప్రజలకు అన్ని రకాల వైద్య సదుపాయాలు అందించడంలో ఎటువంటి సహాయం కావాలన్నా తానున్నాను అని జిల్లా కలెక్టర్ భరోసా ఇచ్చారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో కూడా మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాంప్రసాద్, ఆర్ఎంవో సోమరాజు దొర మరియు నర్సింగ్ సూపరింటెండెంట్ లక్ష్మి మరియు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# 24గంటల్లో మోహన్ బాబును అరెస్ట్ చేయకపోతే తన ఇంటిని ముట్టడిస్తాం

## - భద్రాచలం జర్నలిస్టుల జేఏసి




భద్రాచలం డిసెంబర్ 11 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం:తెలంగాణ రాష్ట్ర రాజదాని హైదరాబాద్ నగరంలో టీవీ9 ప్రతినిధి రంజిత్ పై దాడి చేసిన మోహన్ బాబును వెంటనే అరెస్ట్ చేసి చట్ట పరమైన చర్యలు తీసుకుని శిక్షించాలని భద్రాచలం జర్నలిస్టుల జేఏసీ అధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. మోహన్ బాబుపై హత్యాయత్నం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని, 24 గంటల్లో అరెస్ట్ చేయకపోతే భద్రాచలం జర్నలిస్టుల జేఏసి అధ్వర్యంలో మోహన్ బాబు ఇంటిని ముట్టడిస్తామని భద్రాచలం జర్నలిస్ట్ జేఏసి హెచ్చరించింది. పట్టణంలోని ప్రధాన రహదారిపై ర్యాలీ అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు నినాదాలు చేసి నిరసన తెలిపి ఆర్డీవో దామోదర్ కు మెమోరాండం అందించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం జర్నలిస్టుల జేఏసి నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అల్పాహారం అందించే కార్యక్రమం ప్రారంభ%శీ



శేరిలింగంపల్లి, డిసెంబర్ 11 ( నిజం చెపుతాం ) : - శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని వెంకటరమణ కాలనీ ( గోకుల్ ప్లాట్స్ ) లో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థుల కు డ్రీమ్ ఫర్ గుడ్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచితంగా ప్రతి పని దినాల్లో ఉదయం పూట అల్పాహారం ( బ్రేక్ ఫాస్ట్ ) అందించే కార్యక్రమాన్ని శేరిలింగంపల్లి శాసనసభ్యులు మరియు పి ఏ సి చైర్మన్ అరికేపూడి గాంధీ బుధవారం రోజు ప్రారంభించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ చిన్న పిల్లలకు ఈ రకంగా అల్పాహారం పెట్టడానికి డ్రీం ఫర్ గుడ్ సొసైటీ వారు ముందుకు రావడం చాలా అభిందనీయమన్నారు. పిల్లలు ఉదయం పూట ఇంటిదగ్గర తినకుండా రావడంతో ఆకలితో స్కూలుకి వచ్చి ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు సరిగ్గా వినకుండా చాలా ఇబ్బంది పడుతుంటారని, అంతే కాకుండా సరైన పోషకాలు అందకుండా అర్ధాకలితో అలమటిస్తుంటారని, ఇటువంటి వారికి ఇది ఎంతో ఉపయోగం కలుగుతుందని అన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు చక్కగా ఉపయోగించుకోవాలని అన్నారు.. ఈ కార్యక్రమం లో శ్రీనివాస్ యాదవ్ తో పాటు డ్రీం ఫర్ గుడ్ సొసైటీ వ్యవస్థాపకురాలు చావా అరుణ, సభ్యులు కళ్యాణి, పద్మావతి, విజయలక్ష్మి,ఏ. ఐ జీ. డాక్టర్స్ కళ్యాణ్, రోహిత్,తో పాటు కాలనీ వాసులు బ్రిక్ శ్రీను, గుమ్మడి శ్రీను, సాంబయ్య, పితాని శ్రీనివాస్, గొర్రెపాటి వివేక్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వదువరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు



మాడ్గుల డిసెంబర్ 11 (నిజం చెపుతాం): మాడ్గుల పిఎసిఎస్ కార్యదర్శి బూసరాజు యాదయ్య తమ్ముడు దుర్గయ్య కుమారుడి వివాహం బుధవారం కడ్తాల్ లో ఓ ఫంక్షన్ హాల్లో జరిగిన వివాహ వేడుకలకు మాడ్గుల మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్య గౌడ్, మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సూదిని శరత్ రెడ్డి,కాఠం గౌడ్,దండుగుల రాములు,బాలవర్దన్,ముద్దం రాములు గౌడ్ తదితరులతో కలిసి నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# సిఐఈఆర్ పోర్టల్ మొబైల్ ఫోన్ల రికవరీ లో ప్రతిభ చూపిన కానిస్టేబుల్ వినోద్

## - జిల్లా ఎస్పీ చేతుల మీదుగా ప్రశంస అవార్డు.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ డిసెంబర్ 11 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం వినియోగదారులు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ లను సీఐఈఆర్ పోర్టల్ అప్లికేషన్ ద్వారా రికవరీ చేయడంలో ప్రతిభ చూపిన కానిస్టేబుల్ కొమరం వినోద్ కుమార్ కు జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ప్రశంస అవార్డు అందజేశారు. బుధవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయనకు ఈ ప్రశంసా అవార్డ్ ను అందజేశారు. కాగా జిల్లా వ్యాప్తంగా 220 మొబైల్ ఫోన్లు ఈ సందర్భంగా సంబంధిత వినియోగదారులకు అందించారు. కాగా ఏడూళ్ళ బయ్యారం పీ ఎస్ పరిధిలో పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ల రికవరీ లో ప్రతిభ కనబరిచిన ఏడూళ్ళ బయ్యారం పోలీస్ స్టేషన్ పరిధిలో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న కొమరం వినోద్ కుమార్ ను అంకిత భావంతో విధులు నిర్వహించడం పట్ల ఏడూళ్ళ బయ్యారం సీఐ వెంకటేశ్వర రావు ఎస్ ఐ రాజ్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

# అక్రమంగా మట్టి తరలిస్తున్న ట్రాక్టర్,జెసిబి సీజ్ - కేసు నమోదు

## - మాడ్గుల సీఐ జగదీష్..



మాడ్గుల డిసెంబర్ 11 (నిజం చెపుతాం): మండలంలో అక్రమంగా నల్ల మట్టి,ఎర్ర మట్టి, ఇసుక,రేషన్ బియ్యం తరలిస్తే కఠిన చర్యలు తప్పవని సీఐ జగదీష్ హెచ్చరించారు.ఆయన తెలిపిన వివరాల మేరకు మంగళవారం అందుగుల గ్రామ శివారులో మాడ్గుల పోలీసులు గస్తీ నిర్వహిస్తుండగా అందుగుల గ్రామ పరిధిలోని ఎర్రకుంట చెరువులో జెసిబి తో ట్రాక్టర్లులో ఎర్ర మట్టి నింపుతుండగా అట్టి మట్టి రవాణా గురించి జెసిబి,ట్రాక్టర్ డ్రైవర్లను అడగగా వారు తమ వద్ద ఎటువంటి అనుమతులు లేవని తెలిపినారు.తర్వాత పోలీసులు ట్రాక్టర్ ను పరిశీలించగా దాని నెంబర్ ఏపీ 07 డియు770 గా ఉంది, జెసిబి నెంబర్ టి /ఆర్ నెంబర్ టీజీ 08 జేటిఆర్ 5378 గా ఉంది ట్రాక్టర్ డ్రైవర్ ను తన వివరాలు అడగగా తన పేరు కసాని సాయిరెడ్డి, తండ్రి జంగారెడ్డి,వయసు: 40 సంవత్సరాలు, కులము రెడ్డి, వృత్తి: వ్యవసాయము నివాసం: అనాజీపురం గ్రామం చింతపల్లి మండలం నల్లగొండ జిల్లా అని తెలిపాడు.జెసిబి డ్రైవర్ తన పేరు చక్కర సంజీవ, తండ్రి:బాలనారి, వయసు:24 సంవత్సరాలు, కులము గౌడ్, వృత్తి:జెసిబి డ్రైవర్,నివాసం నాగర్ కర్నూల్ జిల్లాలోని చారకొండ మండల కేంద్రానికి చెందిన వాడిని అని తెలిపాడు.ఎర్ర మట్టిని ఎటువంటి అనుమతులు లేకుండా దొంగతనంగా ఎర్రకుంట చెరువు నుంచి రవాణా చేస్తున్నట్టు తెలిపారు. కావున ఎటువంటి అనుమతులు లేకుండా మట్టి అక్రమ రవాణా చేస్తూ పర్యావరణానికి హాని చేస్తున్న పై వ్యక్తులపై చట్టప్రకారం కేసు నమోదు చేసి అట్టి ట్రాక్టర్, జెసిబిని మాడ్గుల పోలీసు లు సీజ్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

# జాతీయ స్పీడ్ రోలర్ స్కేటింగ్ లో రజత పతకం..... సాధించిన హైదరాబాద్ విద్యార్ధి



హైదరాబాద్ డిసెంబర్ 11 ( నిజం చెపుతాం ) : - మైసూర్ లో డిసెంబర్ 05 నుంచి 11 వరకు జరిగిన 62వ జాతీయ స్పీడ్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్-2024లో తెలంగాణ హైదరాబాద్ కు చెందిన గుడ్ల అర్ణవ్ 2 రజత పతకాలతో మొదటి స్థానంలో నిలిచాడు. సికింద్రాబాద్ మచ్చబొల్లారానికి చెందిన గుడ్ల అర్ణవ్ ఆల్వాల్ లోని భాష్యం స్కూల్ లో 5 వ తరగతి చదువుతున్నాడు. కాగా అర్ణవ్ జిల్లా నుండి 3 బంగారు పథకాలు,రాష్ట్ర స్థాయిలో 3 బంగారు పథకాలు సాధించాడు.ఇప్పటి వరకు అర్ణవ్ ఓపెన్ నేషనల్ స్కేటింగ్ రేసింగ్ లో మొత్తం 5 గోల్డ్ మెడల్స్,2 రజత పతకాలు సాధించాడు.

# మిర్చి తోటను పరిశీలించిన ఉద్యాన శాఖ అధికారి, విష్ణు



బోనకల్, డిసెంబర్ 11. నిజం చెపుతాం:మండల పరిధిలోని తూటికుంట్ల గ్రామంలోని మిర్చి తోటలను మండల వ్యవసాయ అధికారి పసునూరి వినయ్ కుమార్, ఉద్యాన శాఖ అధికారి, మధిర విష్ణు పరిశీలించారు.ఈ క్షేత్ర సందర్శనలో పాపినేని వెంకట్రావు, సాధినేని ప్రసాద్ కంచర్ల జయరాజ్ మిర్చి తోటలను పరిశీలించి నివేదికను పై అధికారులకు పంపించడం జరిగింది.శాస్త్రవేత్తల ద్వారా మరో దఫా క్షేత్ర పరిశీలన చేస్తాం అని వ్యవసాయ అధికారి, ఉద్యాన అధికారి రైతులకు తెలియజేసారుఈ కార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొన్నారు.

# కే.టి.ఆర్ పిలుపుమేరకు తెలంగాణ మహాతల్లి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మరబోయిన రవి యాదవ్...



శేరిలింగంపల్లి, డిసెంబర్ 11 ( నిజం చెపుతాం ) : - శేరిలింగంపల్లి నియోజకవర్గం మసీద్ బండ లో కే.టీ.ఆర్ పిలుపుమేరకు తెలంగాణ మహాతల్లి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మరబోయిన రవి యాదవ్. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీనియర్ నాయకుడు మరబోయిన రవి యాదవ్ మాట్లాడుతూ ఎలక్షన్ల ముందు ప్రజలకు ఇచ్చిన 420 హామీలను ఆరు గ్యారెంటీలను గాలికి వదిలేసి నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆంక్షలు విరుద్ధంగా ఉద్యమ సమయంలో తెలంగాణ ప్రజలు 2007 లో తెలంగాణ ఉద్యమకారులు ప్రొఫెసర్ జయశంకర్ సార్ కెసిఆర్ ఈ రాష్ట్ర మేధావులతో అందరితో చర్చించి రూపకల్పన చేసినటువంటి తల్లి తెలంగాణ తల్లి ఆ విగ్రహాన్ని మార్చి కాంగ్రెస్ పార్టీ గుర్తు అయిన హస్తం తో కూడిన తెలంగాణ తల్లిని ఏర్పాటు చేసి దీనినే తెలంగాణ తల్లి అని అనాలని లేదంటే ప్రజలను జైలుకు పంపిస్తానని తుగ్లక్ మాటలు మాట్లాడుతున్నాడు ఇలాంటి వ్యక్తి వల్ల ఈ రాష్ట్రానికి కాదు చివరికి కాంగ్రెస్ పార్టీకి కూడా నష్టం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కూడా గురవుతున్నారని రేవంత్ తన పద్ధతులు మార్చుకుంటే కాంగ్రెస్ పార్టీ శ్రేణులు దొంగ ఉండాలని వారు హెచ్చరించారు. ఎన్నికల హామీలలో మీరు చెప్పినటువంటి హామీలు ఉచిత బస్సు, ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, పేదలకు ఇస్తామని , మహిళలకు గృహలక్ష్మి కింద ఇస్తానని చెప్పినా 2500 రూపాయలు, మరియు స్కూటీలు, రైతు భరోసా, పెన్షన్లు రెట్టింపు చేస్తానని, వాగ్దానాలకు ఇవ్వడానికి డబ్బులు లేవంటూ నీవు చెప్పనటువంటి ఎన్నికల హామీలలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని మారుస్తానని గాని, పేదల ఇల్లు కూలుస్తానని గాని, ఏ ఎన్నికల సభలనైనా చెప్పారా హామీలకు డబ్బులు ఎక్కడి నుండి వస్తున్నాయి అని నిలదీశారు. వద్దురా నాయన ఈ కాంగ్రెస్ పాలన అంటూ చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# టోర్నమెంట్ కప్ ను ఆవిష్కరించిన యూనిక్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపల్ నరేందర్



షాద్ నగర్ నిజం చెపుతాం డిసెంబర్ 11 ఈనెల 22వ తేదీన మాస్టర్ బాలరాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న సౌత్ ఇండియా కుంగ్ ఫు కరాటే తైక్వాండో పోటీలలో గెలుపొందిన వారికి ఇచ్చే రతన్ టాటా కప్ ను యూనిక్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపల్ నరేందర్, అనురాధలు, స్కూల్ విద్యార్థుల విద్యార్థులతో కలిసి ఆవిష్కరించారు. స్కూల్ విద్యార్థిని విద్యార్థులు అందరూ ఈ కుంగ్ ఫు కరాటే తైక్వాండో పోటీలలో పాల్గొని అద్భుత ప్రతిభను కనబరచాలని, పోటీలకు సిద్ధం కావాలని, ఆత్మస్థైర్యం, శారీరక పట్టుత్వం, మానసిక ప్రశాంతతకు ఈ విద్యలు నేర్చుకోవడం విద్యార్థిని విద్యార్థులకు అత్యంత అవసరమని కుంగ్ ఫు మాస్టర్ బాలరాజ్ ముదిరాజ్ అన్నారు. ఈ కార్యక్రమంలో న్యూ పవర్ కుంగ్ ఫు మాస్టర్ అహ్మద్ ఖాన్ పాల్గొన్నారు

# హరి హర పుత్రుడు అయ్యప్ప స్వామికి ఘనంగా అభిషేకం

## - అష్టాదశ ద్రవ్యాలతో అభిషేకం

## - శివాలయం పీఠం యాకయ్య గురుస్వామి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: డిసెంబర్ 11 నిజం చెబుతాం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం పట్టణంలోని శివలింగాపురం పరిధిలో స్వయంబుగా వెలసిన శ్రీశ్రీశ్రీ నీలా సుందరి దేవి సతిసమేత నీలకంఠేశ్వర స్వామి ఆలయ సమీపంలో గల శివాలయం పీఠంలో అర్చకులు అద్వైత్ శర్మ గురుస్వామి, గురుస్వాములు యాకయ్య, విద్యాసాగర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం శ్రీ ధర్మశాస్త్రా, అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడైన భూతనాధుడుకి అష్టాదశ ద్రవ్యాలతో ఘనంగా అభిషేకం నిర్వహించారు. ముందుగా నిత్య పూజలో భాగంగా గణపతి, షణ్ముఖ, నెయ్యాభిషేక ప్రియుడికి అష్టోత్తర నామాలతో గురుస్వామి విద్యాసాగర్ రెడ్డి గురుస్వామి ప్రశాంత్ తో పూజలు చేయించారు. అనంతరం మాలధరించిన స్వాముల గోత్ర నామాలతో ఆలయ అర్చకులు అద్వైత్ శర్మ స్వామి గౌరమ్మకు, వినాయకుడికి ప్రత్యేక పూజలు చేసి నైవేద్యం సమర్పించారు. అయ్యప్ప స్వామికి ఎంతో ప్రీతికరమైన బుధవారం పర్వదినం పురస్కరించుకుని అయ్యప్ప స్వామిని గంగజలంతో శుద్ధి చేసి వివిధ రకాల పండ్ల రసాలు, అష్టమూలికల తైలం, పన్నీరు, పంచామృతాలతో వేదమంత్రాల నడుమ అభిషేకం నిర్వహించారు. అనంతరం గంగజలం, పసుపు, కుంకుమ, గంధం, విభూధితో శుద్ధి చేసిన జలంను పీడితదోషాలు తొలగించి,అష్ట ఐశ్వర్యాలు కలిగించి ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని మాలధరించిన అయ్యప్ప స్వాములపై చల్లి, తీర్థ ప్రసాదాలు అందించారు. అలంకార ప్రియుడికి పుష్పాలతో అలంకరణ చేసి ఆభరణాలను ధరించి యాకయ్య గురుస్వామి తయారు చేయించిన మంత్రదండం సమర్పించిన అనంతరం హరిహారసుతుడు మాలాధారులకు కన్నులపండుగగా కనువిందుచేశారు. ఈ కార్యక్రమంలో శివాలయం పీఠం గురుస్వాములు మోర్ శ్రీను, సదానందం, నాగేశ్వరరావు, వీరన్న, బాలు, మధు, పట్టాభి, పెరు స్వాములు కర్పూరం వెంకన్న, వెంకన్న, గథ స్వాములు కనుకు రమేష్, నరేంద్ర రెడ్డి, అతిరామ్, గంట స్వాములు రాజేంద్రప్రసాద్, పుల్లయ్య, సంతోష్, కత్తి స్వాములు సాయి, చరణ్, వంశీ, సందీప్, వరుణ్, వీరబాబు, సంతోష్, శివ, వికాస్, ఆదినారాయణ, కన్నె స్వాములు, మహిధర్, సోమేశ్, రామకృష్ణ, సాయి, రాము, చల్లా వెంకన్న, పవన్ తదితర స్వాములు పాల్గొన్నారు.

# ఎస్ జె డబ్ల్యూ హెచ్ ఆర్ సి చైర్మన్ బషీరుద్దీన్ ,మరియు ట్రెజరర్ మొహమ్మద్ గౌసుద్దీన్ కి భారత్ సేవా పురస్కార్




శేర్లింగంపల్లి డివిజన్ కొండాపూర్ డిసెంబర్11( నిజం చెపుతాం న్యూస్ )ఎస్ జె డబ్ల్యూ హెచ్ ఆర్ సి హాఫీజ్పేట్ కార్యాలయంలో హైదరాబాద్ చైర్మన్ మహమ్మద్ బషీరుద్దీన్ మరియు ట్రెజరర్ మహమ్మద్ గౌసుద్దీన్ నీ కాంగ్రెస్ సీనియర్ నాయకులు షేక్ చాంద్ పాషా, ఇతర సభ్యులు ఘనంగా సత్కరించడం జరిగింది, చాంద్ పాషా మాట్లాడుతూ ఈరోజు చాలా ఆనందకరమైన రోజు చిన్నప్పటినుండి ఎంతో కష్టపడి అంచలంచలుగా ఎదిగిన వ్యక్తులు ఎవరికైనా ఏ సహాయం అవసరం ఉన్న వారికి ముందుండి సేవ చేసే సహాయ గుణం మంచి మనసున్న వ్యక్తులు బషీరుద్దీన్, గౌస్ ఉద్దీన్ అని ప్రశంసించారు సోషల్ వర్కర్ గా, ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ సభ్యులుగా ఎన్నో మంచి కార్యక్రమాలు చేసి ప్రజల మన్ననలు పొందారు అని కొనియాడారు, బెస్ట్ సోషల్ సర్వీస్ పొలిటికల్ సర్వీస్ క్యాటగిరిలో భారత్ సేవా పురస్కార్ ఒకే కుటుంబంలో ఇద్దరికీ రావడం మా అందరితో పాటు తెలంగాణ ప్రజలకు కూడా ఆనందంగా ఉంది అన్నారు, చైర్మన్ బషీరుద్దీన్ మాట్లాడుతూ మనం ఎన్నో కలలు కంటాం వాటిని సహకారం చేసుకోవాలి అనుకుంటే కష్టపడాలి మనకోసం, సమాజం కోసం, ఈ దేశం కోసం అప్పుడే మనం కన్న కలలు నిజం చేసుకోగలము ముందుగా డాక్టర్ కొప్పుల విజయ్ కుమార్ గారికి మరియు సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ సభ్యులకు మమ్మల్ని ప్రోత్సహించి ముందుకు నడిపించిన స్నేహితులకు అలాగే మమ్మల్ని ప్రతి విషయంలో హకరించినశ్రేయోభిలాషులకు, ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలిపిన బంధువులకు ఆత్మీయులకు మనస్ఫూర్తిగా మా తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నాము అలాగే మా సేవలను గుర్తించి డిసెంబర్ 10 తెలంగాణ సరస్వత కళాభవన్ లో మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా ఈ యొక్క పురస్కారం అందుకున్నందుకు, మాకు చాలా గర్వంగా ఆనందంగా ఉంది ఈ సందర్భంగా సమస్త తెలంగాణ ప్రజానీకానికి కృతజ్ఞతలు తెలుపుతున్నాము, మనిషి తలుచుకుంటే ఏదైనా సాధించవచ్చు అని నేను నమ్ముతాను, యువత మత్తు పదార్ధాలకు దూరంగా ఉండి, మీరు మీ జీవిత ఆశయాలపై దృష్టి పెట్టి మీరు కనే ప్రతి కలలు సకారం చేసుకుని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము అన్నారు ఈ కార్యక్రమంలో మహమ్మద్ ఇంతియాజ్, జానయ్య, సయ్యద్ నవాజ్ అలీ, సయ్యద్ అలాదిన్, తదితరులు పాల్గొన్నారు

# నిజాం నాటి బడి.. కనిపించని ఏలుబడి





## - ఫరూక్ నగర్ ప్రభుత్వ హైస్కూల్ ముఖ చిత్రమిది
## - తరగతులు సరిపోక చెట్ల కిందనే పాఠాలు

షాద్ నగర్ నిజం చెపుతాం డిసెంబర్ 11 నియోజకవర్గంలోనే ఇది రెండవ బడి.. ఎందరో విద్యార్థులను తీర్చిదిద్దిన గుడి.. నిజాం కాలం నాటి ఈ బడిలో అప్పుడు నిర్మించిన గదులే దిక్కు.. దీనితో విద్యార్థులకు అడుగడుగునా ఎదురవుతోంది చిక్కు.. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని ఫరూక్ నగర్ మండల కేంద్రంగా పిలవబడే జానంపేట ఉన్నత పాఠశాల దుస్థితి ఇది. నిజాం కాలంలోనే ఫరూక్ నగర్ మండలంలోని మొగలిగిద్ద పాఠశాల తర్వాత నిర్మాణమైన ఈ పాఠశాల ప్రస్తుతం దుస్థితిలో అల్లాడుతోంది. తనను కాపాడే పాలకుల కోసం దీనంగా ఎదురుచూస్తుంది. ఈ పాఠశాల గత వైభవాన్ని, ప్రస్తుత పరిస్థితిని ఒక్కసారి నెమరు వేసుకుంటే..1935లో నిజాం కాలంలో ఆజం అలీ ఖాన్ వద్ద మంత్రిగా పనిచేసిన కిషన్ ప్రసాద్ బహదూర్ ఆధ్వర్యంలో ఈ పాఠశాల నిర్మాణం జరిగింది. 1954లో అప్పటి ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు ఈ పాఠశాలను ఉన్నత పాఠశాలగా మారుస్తూ నిర్ణయం తీసుకున్నారు. 90వ దశకం వరకు బాలుర పాఠశాల గా ఉన్న ఈ పాఠశాల తర్వాత కో ఎడ్యుకేషన్ గా మార్చారు. ఈ పాఠశాలలో చదివిన ఎంతోమంది వివిధ ఉన్

# ఆంజనేయ స్వామి విగ్రహ పున ప్రతిష్ట లో పాల్గొన్న ఎమ్మెల్యే కసి రెడ్డి



మాడ్గుల డిసెంబర్ 11 (నిజం చెపుతాం):సమాజంలో ప్రతి ఒక్కరు భక్తి భావంతో మెలగాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. బుధవారం మాడ్గుల మండలంలోని సుద్ధపల్లి గ్రామంలో గణపతి,జ్ఞాన సరస్వతి,అభయాంజనేయ స్వామి విగ్రహ,ధ్వజస్తంభం పున:ప్రతిష్ట కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు గ్రామాలలో భక్తి భావంతోనే శాంతి నెలకొంటుందని అన్నారు. దేవాలయ అభివృద్ధికి మూడు లక్షలు మంజూరు చేయడంతో పాటు ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు వై వెంకటేశ్వర్లు గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కిషన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి, కొండల్ రెడ్డి, మాజీ సర్పంచ్ గ్యార నరసింహ్మా, నాయకులు దేవరకొండ శ్రీనివాస్, ఎస్ఎంసి డైరెక్టర్లు పల్లె జంగయ్య గౌడ్, రమేష్ గౌడ్, రేవంత్ మిత్ర మండలి అధ్యక్షుడు భాస్కర్,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

# ఎమ్మెల్సీ కవిత ను ప్రైవేట్ ఉద్యోగుల సంఘం నాయకులు...



శేరిలింగంపల్లి, డిసెంబర్ 11 ( నిజం చెపుతాం ) : - ప్రైవేట్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు కలిసి కాంగ్రెస్ పార్టీస్థానికులకు 75 శాతం రిజర్వేషన్ చట్టం అమలు చేయాలనీ కోరుతూ జాగృతి అధ్యక్షురాలు ఏమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ను తన నివాసంలొ కలిసి వినతి పత్రం అందజేశారు. తెలంగాణా ప్రైవేట్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు కలిసి కాంగ్రెస్ పార్టీస్థానికులకు 75 శాతం రిజర్వేషన్ చట్టం అమలు చేస్తామని మేనిఫెస్టో లొ పెట్టడం జరిగిందని, కావున మీరు అమలు అయ్యేల ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకోరావాలని కోరారు. ఎమ్మెల్సి సానుకూలంగా స్పందించారని శాసన మండలి లో తప్పకుండ ఈ అంశం పై మాట్లాడుతాను అని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లు సుధాకర్ నాయక్, సంగీత రెడ్డి, ఉపాధ్యక్షులు గిరి, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు సంతోష్ కుమార్ గౌడ్ మరియు సంఘం ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# టి-సాట్ ద్వారా ప్రతి ఇంటికీ నాణ్యమైన విద్య



శేరిలింగంపల్లి, డిసెంబర్ 11 ( నిజం చెపుతాం ) : - శేరిలింగంపల్లి నియోజకవర్గం మసీద్ బండలో కాంగ్రెస్ యువ నాయకుడు మారబోయిన అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ భవిష్యత్తులో నాణ్యమైన డిజిటల్ కంటెంట్ను ఉన్నత విద్యనభ్యసించే వారికి అందించే విధంగా ఉమ్మడి ప్రణాళిక, ఉన్నత విద్య ప్రసారాలను టి-సాట్ ద్వారా అందించేందుకు సిద్ధం, ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాల కృష్ణారెడ్డి టి-సాట్ కార్యాలయ సందర్శన, ప్రాథమిక, ఇంటర్ విద్య, పోటీ పరీక్షలకు ఉపయోగపడే విధానాన్ని వివరించిన టి-సాట్ సీఈవో వేణుగోపాల్ రెడ్డి.

# కేంద్ర రైల్వే శాఖ మంత్రిని కలిసిన కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్..

## - కాకినాడ జిల్లాలో పెండింగ్ రైల్వే ప్రాజెక్టులు, రైల్వే హాల్ట్ ల కోసం వినతి
## - సానుకూలంగా స్పందించిన మంత్రి అశ్విని వైష్ణవి



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) డిసెంబర్ 11:-.. కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ మంగళవారం ఢిల్లీలో కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కాకినాడ జిల్లాలో పెండింగ్ లో ఉన్న రైల్వే ప్రాజెక్టులు, పలు స్టేషన్లో రైల్వే హాల్ట్ లు కోరుతూ వినతిపత్రం సమర్పించారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న కాకినాడ జిల్లా లో పలు ప్రాంతాల్లో ప్రయాణికుల భద్రత, ట్రాఫిక్ నియంత్రణకు ఆర్ యు బి, ఆర్ఓబి లు నిర్మించాలని కోరారు. అలాగే రైల్వే స్టేషన్లో ప్రయాణికులకు సౌకర్యాలను మెరుగుపరచాలని కోరారు. దీంతోపాటు కాకినాడ జిల్లాలో పలు రైల్వే స్టేషన్లో ప్రధాన ట్రైన్స్ కు హాల్టులు కావాలని స్థానిక ప్రజల నుండి అభ్యర్థనలు వస్తున్నాయని, వాటిని పరిగణలోకి తీసుకుని హాల్ట్ లు మంజూరు చేయాలని కోరారు. వీటిలో ముఖ్యంగా ప్రఖ్యాత పుణ్యక్షేత్రం అన్నవరంలో వందే భరత్ ఎక్స్ ప్రెస్ కు, రత్నాచల్, జన్మభూమి ట్రైన్స్ కు పిఠాపురంలో, బొకారో, గుంటూరు-రాయగడ ట్రైన్స్ కు గొల్లప్రోలు హాల్ట్ లు కల్పించాలని కోరారు, అలాగే కాకినాడ జిల్లాలో రద్దీ ఎక్కువగా ఉండే సామర్లకోట జంక్షన్ రైల్వే స్టేషన్లో గౌహతి, నాగావళి, నాందేడ్ ఎక్స్ప్రెస్ ట్రైన్స్ కు హాల్ట్ కల్పించాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన కేంద్ర రైల్వే శాఖ మంత్రి ఆంధ్రప్రదేశ్ లో రైల్వేల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, పెండింగ్ ప్రాజెక్టులు త్వరితగతిన పూర్తి చేయడంతో పాటు, కొత్త హాల్ట్ ల మంజూరు కు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు.

# మా.. సినిమా ..

# ఆరు రోజుల పుష్ప-2 హిందీ వసూళ్లు ఎంతో తెలుసా?

అల్లు అర్జున్-సుకుమార్ కలయికలో రూపొందిన అత్యంత ప్రతిష్టాత్మక చిత్రం 'పుష్ప-2' ది రూల్. ఈ నెల 5న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ చిత్రం బ్లాక్‌బస్టర్ టాక్‌తో విజయవంతంగా ప్రదర్శింపబడుతోంది. అన్ని భాషల్లోనూ ఈ చిత్రం అత్యంత ప్రజాదరణ పొందుతోంది. కేవలం 5 రోజుల్లోనే రూ.829 కోట్లు వసూలు చేసి, 5 రోజుల్లో అత్యంత వేగవంతంగా ఇంతటి కలెక్షన్లు సాధించిన తొలి భారతీయ చిత్రంగా ఆల్ టైమ్ రికార్డును నెలకొల్పింది. ఈ చిత్రం విడుదలకు ముందే ఎన్నో రికార్డుల మోత మ్రోగించి విడుదల తరువాత కూడా బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులను నెలకొల్పుతున్న విషయం తెలిసిందే. అంతేకాదు విడుదలైన రోజు నుంచి ఈ చిత్రం వసూళ్ల విషయంలో ప్రతి రోజు రికార్డులను నెలకొల్పుతుంది. ఈ రోజు సాయంత్రానికి ఈ చిత్రం రూ.1000 కోట్ల వసూళ్ల సాధించిన చిత్ర జాబితాలో చేరనుంది.కాగా ఈ చిత్రానికి హిందీలో, ఉత్తరాధిలో వసూళ్ల సునామి కొనసాగుతుంది. హిందీలో సరికొత్త రికార్డులను నెలకొల్పుతుంది. తాజాగా కేవలం ఆరు రోజుల్లో హిందీలో రూ.375 కోట్ల వసూళ్లు సాధించిన మొదటి భారతీయ చిత్రంగా రికార్డును సొంతం చేసుకుంది. మిగతా భాషలతో పోల్చుకుంటే నార్త్‌లో ఈ చిత్రానికి లభించిన ఆదరణ చూస్తుంటే ట్రేడ్ పండితులు ఆశ్చర్చపోతున్నారు. కేవలం వారాంతంలోనే కాకుండా వారంలో మొదటి రోజుల్లో కూడా పుష్ప-2 అత్యధిక కలెక్షన్లు సాధిస్తోంది. కేవలం హిందీలోనే పుష్ప-2 రూ. 700 కోట్లు వసూళ్లు సాధించే అవకాశం వుందని చెబుతున్నాయి ట్రేడ్ వర్గాలు




# హైకోర్టును ఆశ్రయించిన మోహన్ బాబు



ప్రముఖ నటుడు మంచు మోహన్ బాబు హైకోర్టును ఆశ్రయించారు. మీడియా ప్రతినిధులపై దాడి నేపథ్యంలో పోలీసులు మోహన్ బాబుకు నోటీసులు పంపించారు. బుధవారం ఉదయం విచారణకు రమ్మని పిలిచారు. దీంతో పోలీసులు జారీ చేసిన నోటీసులను సవాలు చేస్తూ మోహన్ బాబు హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. తనకు ప్రాణహాని ఉందని, భద్రత కల్పించాలని కోరినా పోలీసులు స్పందించలేదని ఆరోపించారు. తనకు భద్రత ఏర్పాటు చేయాలని, తన నివాసం వద్ద పోలీస్ పికెట్ ఏర్పాటు చేయాలని కోర్టుకు విజ్ఞప్తి చేశారు. మోహన్ బాబు తరపున లాయర్లు నగేశ్ రెడ్డి, మురళి మనోహర్ హైకోర్టులో ఈ పిటిషన్ దాఖలు చేశారు. జల్ పల్లిలోని మంచు ఫ్యామిలీ ఫాంహౌస్ వద్ద మోహన్ బాబు మీడియా ప్రతినిధులపై దాడి చేసిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. దీనిపై మండిపడ్డ జర్నలిస్టు సంఘాలు.. మోహన్ బాబుపై పోలీసులకు ఫిర్యాదు చేశాయి. పహాడీ షరీఫ్ పోలీసులు బీఎన్ఎస్ 118 సెక్షన్ కింద కేసు నమోదు చేసుకున్నారు. దీనికి సంబంధించి రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు నటుడు మోహన్ బాబుకు మంగళవారం నోటీసులు జారీ చేశారు. బుధవారం ఉదయం 10:30 గంటలకు రాచకొండ కమిషనరేట్ లో విచారణకు రావాలని అందులో పేర్కొన్నారు. దీనిపై తాజాగా మోహన్ బాబు హైకోర్టును ఆశ్రయించారు.

# జాతిరత్నాలు దర్శకుడితో విష్వక్సేన్ 'ఫంకీ' చిత్రం ప్రారంభం



'జాతిరత్నాలు' వంటి హిలేరియస్ ఎంటర్‌టైనర్‌తో దర్శకుడిగా అందరి ప్రశంసలు అందుకున్న అనుదీప్ తన తాజా చిత్రానికి శ్రీకారం చుట్టాడు. ఇప్పటి వరకు మాస్ సినిమాలు చేస్తూ వచ్చిన హీరో విష్వక్సేన్ కథానాయకుడిగా అనుదీప్ దర్శకత్వంలో రూపొందుతోన్న ఈ తాజా చిత్రం పూజా కార్యక్రమాలు బుధవారం నాడు హైదరాబాద్‌లో ప్రారంభమయ్యాయి. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చూన్ ఫోర్ సినిమాస్ సంస్థలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 'ఫంకీ' అనే గమ్మతైన టైటిల్‌తో తెరకెక్కనున్న ఈ చిత్రం ముహుర్తపు సన్నివేశానికి నాగవంశీ క్లాప్ నివ్వగా, కళ్యాణ్ శంకర్ కెమెరా స్విచ్చాన్ చేశారు. నిర్మాత నాగవంశీ బౌండెడ్ స్క్రిప్ట్‌ను చిత్ర బృందానికి అందజేశారు. ఈ చిత్రం ప్రారంభం సందర్భంగా విడుదల చేసిన పోస్టర్ కూడా అందర్ని ఆకట్టుకుంటోంది. 'ఫంకీ' టైటిల్‌తో పాటు ఈ సినిమా జానర్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ అని తెలిసేటట్లుగా పోస్టర్ డిజైన్ చేసిన విధానం బాగుంది. పూర్తి వినోదాత్మక కుటుంబ కథా చిత్రంగా రూపొందనున్న ఈ చిత్రంలో విష్వక్సేన్ పాత్ర మునుపెన్నడు చూడని విధంగా ఉంటుందని చిత్ర బృందం చెబుతోంది.2025 జనవరి నుంచి రెగ్యులర్‌ను షూటింగ్‌ను ప్రారంభిస్తామని చిత్ర యూనిట్ తెలిపింది. ఈ చిత్రానికి సంగీతం: భీమ్స్ సిసిరోలియో, కూర్పు: నవీన్ నూలి, ఛాయాగ్రహణం: సురేష్ సారంగం

# 2025 లో సమంతకు ప్రేమించే భాగస్వామి దొరుకుతాడట..



కొత్త ఏడాది సరికొత్తగా ఉండాలని, కోరికలు తీరాలని కోరుకోవడం సహజం.. ప్రముఖ నటి సమంత కూడా 2025 ఏడాదికి సంబంధించిన తన కోరికల జాబితాను వెల్లడించింది. తన రాశి వారికి 2025 ఎలా ఉండబోతోందనే వివరాలు ఉన్న ఓ సందేశాన్ని ఇన్ స్టాలో పోస్ట్ చేసింది. ఆ జాబితాలో ఉన్నవన్నీ జరగాలనీ కోరుకుంటున్నట్లు పేర్కొంది. వృషభ, కన్య, మకర రాశి వారు కొత్త ఏడాది మొత్తం బిజీబిజీగా గడుపుతారని, వృత్తిలో మెరుగుపడి బాగా డబ్బు సంపాదిస్తారని ఆ జాబితాలో ఉంది. నమ్మకమైన, ప్రేమించే భాగస్వామి లభిస్తాడని, పిల్లలను పొందుతారని కూడా ఉంది. ఈ పోస్టుపై అభిమానులు స్పందిస్తూ.. మీకు అంతా మంచే జరగాలంటూ కామెంట్లు పెడుతున్నారు.

# పుష్ప-2 కలెక్షన్ల సునామీ..

అల్లు అర్జున్, రష్మిక మందన్న, ఫహాద్ ఫాజిల్ ప్రధాన తారాగణంతో దర్శకుడు సుకుమార్ తెరకెక్కించిన 'పుష్ప-2: ది రూల్' కలెక్షన్ల సునామీ కొనసాగుతోంది. డిసెంబరు 5న థియేటర్లలో విడుదలైన ఈ సినిమా అన్ని వెర్షన్లలోనూ దూసుకెళుతోంది. ముఖ్యంగా హిందీ బెల్ట్ రాష్ట్రాలలో భారీ వసూళ్లు రాబడుతోంది. ఒరిజినల్ తెలుగు వెర్షన్ కంటే హిందీ వెర్షన్‌లోనే అధిక కలెక్షన్లు వస్తున్నాయని ట్రేడ్ రిపోర్ట్స్ చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో పుష్ప-2 రికార్డు మైలురాయిని అందుకోబోతోంది. రూ.1000 కోట్ల క్లబ్‌లో అడుగుపెట్టబోతోందని ట్రేడ్ అనలిస్టులు అంచనా వేస్తున్నారు. అదే జరిగితే విడుదలైన వారం రోజుల్లోనే ఈ మైలురాయిని సాధించిన భారతీయ సినిమాగా ఆల్ టైమ్ రికార్డ్ సృష్టించడం ఖాయం.

# అల్లు అర్జున్ నా కొడుకు లాంటి వాడు..

## రాజేంద్ర ప్రసాద్



టాలీవుడ్ సీనియర్ నటుడు రాజేంద్ర ప్రసాద్ తాజాగా చేసిన వ్యాఖ్యలు నెట్టింట వైరల్ అవుతున్న విషయం తెలిసిందే. ఆయన ప్రధాన పాత్రలో నటించిన వెబ్ సిరీస్ 'హరికథ' ప్రీ రిలీజ్ ఈవెంట్ లో మాట్లాడిన నట కిరీటి.. "నిన్న కాక మొన్న చూశాం. వాడెవడో చందనం దుంగల దొంగ (పుష్ప సినిమాలో అల్లు అర్జున్ పాత్ర).. వాడు హీరో. ఇటీవల హీరో పాత్రలకు అర్థాలే మారిపోయాయి" అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు నెట్టింట వైరల్‌గా మారడంతో అల్లు అర్జున్ హీరోగా వచ్చిన 'పుష్ప-2' చిత్రాన్ని ఉద్దేశించే రాజేంద్ర ప్రసాద్ ఈ కామెంట్స్ చేశారని నెటిజన్లు అభిప్రాయపడ్డారు. దీంతో ఈ వివాదం ముదరడంతో తాజాగా రాజేంద్ర ప్రసాద్ క్లారిటీ ఇచ్చారు. తాను అల్లు అర్జున్‌ను ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేయలేదని స్పష్టం చేశారు. ా

